E-KABURU E-PAPER

# ఈ-కబురు


ఎల్లప్పుడూ విశ్వసనీయ సమాచారం

@ekaburu.com

(తేదీ) 24-05-2025 (వారం) శనివారం హైదరాబాద్ పేజీలు–6 e-kaburu.com




తెలంగాణలో ఐపీఎస్ కేడర్ పెంపు.. » 3లో



## హైదరాబాద్‌లో కోవిడ్ కేసు నమోదు

**ఈ కబురు, హైదరాబాద్: నగరంలో కోవిడ్ కేసు నమోదైంది. కూకట్‌పల్లిలో డాక్టర్‌కు కరోనా పాజిటివ్‌గా తేలింది. వైద్యుడు నాలుగు రోజులుగా జలుబు, దగ్గు, జ్వరంతో బాధ పడుతున్నారు. తలనొప్పి, ఒళ్లు నొప్పులు, రుచి, వాసన లేకపోవడం వంటి లక్షణాలు ఉండటంతో.. అన్నిరకాల పరీక్షలు చేయించగా.. కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్య ఆరోగ్య శాఖ పేర్కొంది. మరోవైపు, ఢిల్లీలో కోవిడ్ కలకలం సృష్టిస్తోంది. ఇప్పటివరకు 23 కేసులు నమోదయ్యాయి.**

కాగా, కోవిడ్ మొదటి వేవ్ 2020 ఏప్రిల్ నుండి 2021 మార్చి వరకు కొనసాగింది. యంత్రాంగం ఎంత కష్టపడినా వైరస్ వ్యాప్తికి అడ్డుకట్ట పడలేదు. లాక్‌డౌన్ సడలింపు వేళలో ప్రజలు నిత్యవసరాల కోసం రావడం, ఇతర ప్రాంతాలకు వెళ్తుండడం.. ఆ సమయాన జాగ్రత్తలు పాటించక పోవడంతో కేసులు గణనీయంగా పెరిగాయి. మొదటి వేవ్‌లో కరోనా వ్యాక్సిన్ రావడంతో జనం ఊపిరి పీల్చుకున్నారు. తొలుత ఫ్రంట్‌లైన్ వారియర్స్‌కు వ్యాక్సిన్ అందించిన ప్రభుత్వం.. ఆతర్వాత అందరికీ ఇవ్వ డానికి రెండేళ్లు పట్టింది.కోవిడ్ రెండో వేవ్ 2021 ఏప్రిల్‌లో ప్రారంభం కాగా డిసెంబర్ వరకు కొనసాగింది. ఈ వేవ్‌లో తెలంగాణ వ్యాప్తంగా పరిశీలిస్తే ఖమ్మం జిల్లానే ఎక్కువ తల్లడిల్లింది. కోవిడ్ సోకిన రెండు, మూడు రోజులకే కొందరు మృతి చెందడమే కాక వృద్ధుల మరణాలు గణనీయంగా నమోదయ్యాయి. ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల్లో పడకలు సరిపోక చికిత్స అందకపోవడంతో గంటల్లోనే ప్రాణాలు వదలడం సాధారణంగా మారింది. దీనికి తోడు చాలాచోట్ల ఆక్సిజన్ కొరత ఏర్పడింది. కరోనా మళ్లీ కలకలం రేపుతోంది. తెలంగాణలోకి రీ ఎంట్రీ ఇచ్చింది. కూకట్ పల్లిలోని ఓ వైద్యుడికి కరోనా పాజిటివ్ నిర్ధారణ అయినట్లు వార్తలు వస్తున్నాయి. ముఖ్యంగా రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో ఓ ప్రముఖ వైద్యుడికి కరోనా రావడం చర్చనీయాంశంగా మారింది. గత రెండు రోజులుగా జ్వరంతో బాధ పడుతున్న సదరు వైద్యుడికి ఆర్‌టీపీసీఆర్ టెస్ట్ చేయించగా, కరోనా పాజిటివ్ అని వచ్చినట్లు తెలిసింది. దీంతో రాష్ట్ర వైద్యారోగ్యశాఖ కరోనా వ్యాప్తి చెందకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టింది. కరోనా సోకిన వైద్యుడిని క్యారంటైన్ లో ఉంచి,అతని కుటుంబ సభ్యులందరికీ కరోనా పరీక్షలు నిర్వహించినట్లు సమాచారం. అదేవిధంగా బాధిత వైద్యుడు ఇటీవల కలిసిన వారి జాబితాను సేకరిస్తున్నారు. వారిని కూడా కరోనా టెస్ట్ చేయించుకోవాలని

తరువాయి 2లో

## తెలంగాణ అభివృద్ధి కోసం మరో 50 సార్లయినా ప్రధానిని కలుస్తా



**జహీరాబాద్ బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి**
**ఎన్నికలప్పుడే రాజకీయం.. తర్వాత అభివృద్ధే లక్ష్యం**
**ప్రతిపక్షాల సహకారం కూడా కావాలన్న సీఎం**
**హైదరాబాద్‌ను టోక్యో, న్యూయార్క్‌లతో పోటీ పడేలా చేస్తాం**
**నియోజకవర్గంలో రూ.494 కోట్ల అభివృద్ధి పనులు ప్రారంభం**

ఈ కబురు,హైదరాబాద్: ఎన్నికలు వచ్చినప్పుడే రాజకీయాలు..ఎన్నికలయ్యాక అభివృద్ధి చేయడమే లక్ష్యం.. కేంద్రం సహకారాన్ని తీసుకుంటాం.. ఎవరు ఏమనుకున్నా సరే.. మోదీని ఒక్కసారి కాదు 50 సార్లు అయినా కలుస్తాం..రాష్ట్రానికి రావాల్సిన నిధులు తెచ్చుకుంటాం..కావాల్సిన అనుమతులు తీసుకుంటాం.. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు సహకరించుకున్నప్పుడే, కలిసి మెలసి పనిచేసినప్పుడే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుంది.

తరువాయి 3లో

## ఐటీ రంగం అభివృద్ధిలో ప్రభుత్వం కీలకపాత్ర




ఈ కబురు: తెలంగాణలో ఉన్నత విద్యారంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుడుతూ, తెలంగాణ ఉన్నత విద్యా మండలి (టీజీసీహెచ్‌ఈ), నేషనల్ అసోసియేషన్ ఆఫ్ సాఫ్ట్‌వేర్ అండ్ సర్వీస్ కంపెనీస్ (నాస్కామ్) / ఐటీఐటీఈఎస్ సెక్టార్ స్కిల్స్ కౌన్సిల్ మధ్య కీలక అవగాహన ఒప్పందం కుదిరింది. శుక్రవారం మాసబ్ ట్యాంకులోని హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ కార్యాలయంలో ఐటీ, పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో ఈ ఒప్పందం జరిగింది. ఈ సందర్భంగా ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ ఐటీ రంగ అభివృద్ధిలో తెలంగాణ ప్రభుత్వం కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ప్రతి గ్రాడ్యుయేట్‌కు పరిశ్రమకు సంబంధించిన నైపుణ్యాలను అందించాలన్న సీఎం ఆశయాన్ని ఆయన ప్రస్తావించారు. ఐటీఐలను అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్‌లుగా మార్చడం ద్వారా విద్యార్థులందరికీ వంద శాతం ఉద్యోగాలు లభిస్తాయని ఆయన అన్నారు. హైదరాబాద్‌ను భారతదేశానికి నైపుణ్య రాజధానిగా మార్చాలని ఆయన ఆకాంక్షించారు. పరిశ్రమ, విద్యా సంస్థల సహకారం, మార్కెట్ డిమాండ్ నైపుణ్యాలను అందించడం,

తరువాయి 3లో

## కేసీఆర్ చుట్టూ ఉన్న దెయ్యాల వల్ల పార్టీకి నష్టం ఎమ్మెల్సీ కవిత




మా నాయకుడు కేసీఆర్ .. ఆయన నాయకత్వంలోనే రాష్ట్రం బాగుపడుతుందని ఎమ్మెల్సీ కవిత అన్నారు. » 2లో

## ఎన్డీయే ప్రభుత్వం ఈసారైనా రేవంత్‌రెడ్డిపై చర్యలు తీసుకుంటుందా?: కేటీఆర్



కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ఏటీఎంలా మారిందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. » 2లో

## బెంగళూరుకు షాక్.. సన్‌రైజర్స్ హైదరాబాద్ ఘన విజయం » 6లో



## యాపిల్‌కు ట్రంప్ వార్నింగ్.. భారత్‌లో ఐఫోన్ తయారు చేస్తే.. » 4లో



## గీతా సందేశంతో.. రెండో రోజు కేన్స్‌లో ఐశ్వర్య మెరుపులు » 5లో



## కియా కరెన్స్ క్లావిస్ విడుదల.. ధర రూ.11.50 లక్షల నుంచి ప్రారంభం » 4లో



## గడ్చిరోలి ఎన్‌కౌంటర్‌లో నలుగురు మావోయిస్టులు మృతి



**మహారాష్ట్ర-ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో నలుగురు మావోయిస్టులు మృతి చెందారు.**

ఈ కబురు,గడ్చిరోలి: మహారాష్ట్రఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో నలుగురు మావోయిస్టులు మృతి చెందారు. పోలీస్ స్పెషల్ కమాండో యూనిట్ సీ60, సీఆర్‌పీఎఫ్ సంయుక్తంగా గడ్చిరోలి జిల్లాలో ఆపరేషన్ చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు

తరువాయి 3లో

## రెండు రాష్ట్రాల రైతులకు మేలు చేయాలనేదే మా ఉద్దేశం: మంత్రి నాదెండ్ల మనోహర్

**ఎర్రమంజిల్‌లోని పౌరసరఫరాలశాఖ భవన్‌లో తెలంగాణ, ఏపీ మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, నాదెండ్ల మనోహర్ బేటీ అయ్యారు.**




ఈ కబురు,హైదరాబాద్: ఎర్రమంజిల్‌లోని పౌరసరఫరాలశాఖ భవన్‌లో తెలంగాణ, ఏపీ మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, నాదెండ్ల మనోహర్ బేటీ అయ్యారు. అనంతరం నాదెండ్ల మనోహర్ మీడియాతో మాట్లాడుతూ.. » 2లో

## ఏ తప్పూ చేయకుంటే నోటీసు ఇవ్వగానే ఉలుకు ఎందుకు?: మంత్రి ఉత్తమ్



**కాళేశ్వరంలో అక్రమాలు తేల్చేందుకే దేశంలోనే పేరు మోసిన సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి ఆధ్వర్యంలో కమిషన్ వేశామని తెలంగాణ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు.**

» 2లో






## కోటాలోనే విద్యార్థులు ఎందుకు చనిపోతున్నారు? ప్రభుత్వాన్ని నిలదీసిన సుప్రీం



## మహిళల హక్కుల్లో ప్రసూతి సెలవులు కీలకమైనవి..!

» 2లో

## హైదరాబాద్‌లో గ్లోబల్ సెంటర్ ఆఫ్ మిల్లెట్స్ ఏర్పాటు: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



**గ్లోబల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఆన్ మిల్లెట్స్ ఏర్పాటు**
**మరో మూడు సంస్థలు మంజూరు చేసిన కేంద్రం**
**బీఆర్ఎస్ పార్టీ మునిగిపోతున్న నావ**
**రాష్ట్రంలో కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయం బీజేపీయే**
**మీడియా సమావేశంలో కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి**

**ఈ కబురు,హైదరాబాద్: రాష్ట్రానికి కొత్తగా మూడు కేంద్ర సంస్థలు మంజూరయ్యాయని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి తెలిపారు. కేంద్రంలో నరేంద్రమోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణలో పెద్ద సంఖ్యలో కేంద్ర సంస్థలు ఏర్పాటయ్యాయని చెప్పారు. శుక్రవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. రూ.250 కోట్లతో 'గ్లోబల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఆన్ మిల్లెట్స్'నుకేంద్ర వ్యవసాయ శాఖ హైదరాబాద్‌లో ఏర్పాటు చేయనుందని వెల్లడించారు. ఇప్పటికే ఐసీఏఆర్, ఐఐఎంఆర్ ఆధ్వర్యంలో మిల్లెట్స్‌పై పరిశోధనలు జరుగుతున్నాయని, వీటిని మరింత విస్తృతం చేసే దిశగా ఈ సంస్థ తోడ్పడుతుందని చెప్పారు.**

హైదరాబాద్‌లో ఏర్పాటు కానున్న ఈ కేంద్రంలో సెంట్రల్ ఇన్‌స్ట్రుమెంటేషన్ ల్యాబ్, ఇంటర్నేషనల్ హాస్టల్, మిల్లెట్స్ మ్యూజియం, రీసెర్చ్ ఫామ్‌లు, ట్రైనింగ్ రూమ్‌లు, ఇంటర్నేషనల్ గెస్ట్ హౌస్ ఉంటాయని వివరించారు. అలాగే జీనోమ్ ఎడిటింగ్ గ్రీన్ హౌజ్‌లు, స్పీడ్ బ్రీడింగ్ ల్యాబ్స్, ఫినోమిక్స్ ల్యాబ్స్ వంటి ఆధునిక పరిశోధనా వసతులు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.

తరువాయి 2లో



## 'ఆపరేషన్ సిందూర్' ఉగ్రవాదానికి దీటైన జవాబు: అమిత్ షా

» 3లో

మొదటి పేజీ తరువాయి




## రెండు రాష్ట్రాల రైతులకు మేలు చేయాల నేదే మా ఉద్దేశం: మంత్రి నాదెండ్ల

ఈ కబురు,హైదరాబాద్: ఎర్రమంజిల్‌లోని పౌరసరఫరాలశాఖ భవన్‌లో తెలంగాణ, ఏపీ మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, నాదెండ్ల మనోహర్ బేటీ అయ్యారు. అనంతరం నాదెండ్ల మనోహర్ మీడియాతో మాట్లాడుతూ.. వినియోగదారులకు మేలు రకమైన బియ్యం అందుబాటు ధరలో ఉండాలనేదే తమ ఉద్దేశమని చెప్పారు. ఏపీలో జూన్ 12 నుంచి పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం కింద సన్న బియ్యం అందించనున్నట్లు చెప్పారు.
"ఇరు రాష్ట్రాల మధ్య సత్సంబంధాలు ఉండాలి. ఆస్తులు బదిలీ కావాల్సి ఉంది. 25వేల చ.అడుగుల విస్తీర్ణంలో ఉన్న ఏపీ సివిల్ సప్లై భవన్‌ను పూర్తిగా తెలంగాణకు అప్పగిస్తున్నాం. తెలంగాణలో టెక్నాలజీలో జరుగుతోన్న మార్పులను మేం అందుకుంటాం. కాకినాడ నుంచి ఫిలిప్పిన్స్‌కు బియ్యం ఎగుమతి చేస్తున్నాం. దానికి అవసరమైన అన్ని సౌకర్యాలపై చర్చించాం. రెండు రాష్ట్రాల రైతులకు మేలు చేయాలనేదే మా ఉద్దేశం"అని మంత్రి నాదెండ్ల తెలిపారు.
నాదెండ్ల ఆధ్వర్యంలోనే ఉమ్మడి ఏపీలో తెలంగాణ బిల్లు పాసైందని తెలంగాణ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి గుర్తుచేశారు. ఆ క్రెడిట్ అప్పటి స్పీకర్‌గా ఉన్న నాదెండ్లకే ఇవ్వాలన్నారు. "ఇరు రాష్ట్రాల పౌరసరఫరా విధానాలు, ఉపయోగించే టెక్నాలజీ గురించి చర్చ జరిగింది. అంతర్రాష్ట్రాల మధ్య ధాన్యం అక్రమ రవాణా కట్టడి గురించి మాట్లాడాం. ఆస్తుల బదిలీపై కూడా చర్చించాం. రాష్ట్ర విభజనలో సివిల్ సప్లై బిల్డింగ్‌లో సగం ఏపీకి వెళ్లింది. జూన్ 1 నుంచి భవనం మొత్తం తెలంగాణకు అప్పగించనున్నారు. ఇకపై ఆహార, అనుబంధ శాఖలన్నీ ఈ కార్యాలయంలోనే ఉండనున్నాయి. శాంతి శిఖర అపార్ట్‌మెంట్‌లో 16 ఫ్లాట్స్ ఉన్నాయి. అవి తెలంగాణకే రాబోతున్నాయి."అని మంత్రి ఉత్తమ్ తెలిపారు.

మొదటి పేజీ తరువాయి

# హైదరాబాద్‌లో కోవిడ్ కేసు నమోదు




కరోనా మళ్లీ కలకలం రేపుతోంది. తెలంగాణలోకి రీ ఎంట్రీ ఇచ్చింది. కూకట్ పల్లిలోని ఓ వైద్యుడికి కరోనా పాజిటివ్ నిర్ధారణ అయినట్లు వార్తలు వస్తున్నాయి. ముఖ్యంగా రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో ఓ ప్రముఖ వైద్యుడికి కరోనా రావడం చర్చనీయాంశంగా మారింది. గత రెండు రోజులుగా జ్వరంతో బాధపడుతున్న సదరు వైద్యుడికి ఆర్ టీపీసీఆర్ టెస్ట్ చేయించగా, కరోనా పాజిటివ్ అని వచ్చినట్లు తెలిసింది. దీంతో రాష్ట్ర వైద్యారోగ్యశాఖ కరోనా వ్యాప్తి చెందకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టింది. కరోనా సోకిన వైద్యుడిని క్యారంటైన్ లో ఉంచి,అతని కుటుంబ సభ్యులందరికీ కరోనా పరీక్షలు నిర్వహించినట్లు సమాచారం.అదేవిధంగా బాధిత వైద్యుడు ఇటీవల కలిసిన వారి జాబితాను సేకరిస్తున్నారు. వారిని కూడా కరోనా టెస్ట్ చేయించుకోవాలని సూచిస్తున్నారు. ఈ చర్యల ద్వారా వైరస్ మరింత వ్యాప్తి చెందకుండా నియంత్రించేందుకు ప్రయత్నిస్తున్నారు.
ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా మహమ్మారి మళ్లీ జడలు విప్పుతోంది. ముఖ్యంగా హాంకాంగ్, సింగపూర్, థాయ్ లాండ్ తోపాటు చైనాలోనూ వేగంగా కోవిడ్ వ్యాప్తి చెందుతోంది. కొద్ది రోజులుగా భారత్ లోనూ కొన్ని కేసులు నమోదవుతున్నాయి. దేశవ్యాప్తంగా ఇప్పటికే లక్షకు పైగా కరోనా కేసులు నమోదైనట్లు గణాంకాలు చెబుతున్నాయి. వారిలో అధికంగా కేరళ, తమిళనాడు, మహారాష్ట్ర, కర్ణాటక ,పుదుచ్చేరి లలో కరోనా కేసులు అధికంగా నమోదవుతున్నాయి. తాజాగా కూకట్ పల్లిలో ఓ వైద్యుడికి కరోనా సోకడం ఆందోళన కల్గిస్తోంది. ఆసియా దేశాల్లో ప్రస్తుతం వైరస్ వ్యాప్తికి జేఎన్. వేరియంట్ ,దాని ఉపరకాలే కారణంగా అధికారులు చెబుతున్నారు. జేఎన్ . ఉపరకాలైన ఎల్ఎఫ్,, ఎన్ బీ ..వేరియంట్ల వ్యాప్తి అధికంగా ఉందని అధికారులు చెబుతున్నారు.
దేశ వ్యాప్తంగా కరోనా(Covid 19) కేసులు పెరుగుతున్నాయి. ముఖ్యంగా ఢిల్లీలో భారీ స్థాయిలో నమోదు అవుతున్నాయి. ఇవాళ ఒకేరోజు 23 కొవిడ్ కేసులు నమోదు అయినట్లు అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం అప్రమత్తమైంది. ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ప్రజల్లో అవగాహన కల్పించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రతి ఒక్కరూ మాస్క్ ధరించాలని సూచిస్తున్నారు. జ్వరం, జలుబు, గొంతునొప్పి, దగ్గు, ఒళ్లునొప్పులు ఉంటే తక్షణమే టెస్టులు చేయించుకోవాలని.. పాజిటివ్ నిర్ధారణ అయితే వెంటనే హోమ్ క్వారంటైన్ కావాలని ఆదేశించారు.
ప్రస్తుతం దేశవ్యాప్తంగా 257 మంది కరోనా లక్షణాలతో చికిత్స పొందుతున్నట్లు అధికారులు వెల్లడించారు. అధికంగా కేరళ రాష్ట్రంలో 95 మంది, తమిళనాడులో 66, మహారాష్ట్రలో 56 మంది, కర్ణాటకలో 13 మంది, పుదుచ్చేరిలో 10 మంది కరోనా లక్షణాలతో చికిత్స పొందుతున్నారు. ఈ విషయమై ఆరోగ్యశాఖ అధికారులు మాట్లాడుతూ.. కరోనా వ్యాప్తి ఉందని, కానీ తీవ్రమైన హాని కలిగించే అవకాశం లేదన్నారు. బహిరంగ ప్రాంతాల్లో మాస్క్ ధరించడంతో పాటు నివారణ చర్యలు పాటించాలన్నారు. జ్వరం, ఊపిరితిత్తుల సమస్యలతో బాధపడుతున్న వారు వైద్యుడిని సంప్రదించి చికిత్స పొందాలని అధికారులు సూచించారు.
గత మూడేళ్ల క్రితం ప్రపంచాన్ని వణికించిన కరోనా మహమ్మారి(Corona Virus).. మళ్లీ విస్తరిస్తోంది. చాపకిందనీరులాగా మెల్లగా వ్యాపిస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాల్లో ఇప్పటికే కేసులు గణనీయంగా పెరిగిపోతున్నాయి. తాజాగా భారత్‌లోనూ రోజుకో చోట కేసు నమోదు అవుతూనే ఉంది. ఆంధ్రప్రదేశ్‌లోని నంద్యాల జిల్లా మహిళకు పాజిటివ్ నిర్ధారణ అయింది. ప్రస్తుతం ఆమెను రిమ్స్‌లోని ఐసోలేటెడ్ వార్డులో చేర్చి చికిత్స అందిస్తున్నారు. తాజాగా బెంగళూరు(Bangalore)లో తొమ్మిది నెలల చిన్నారికి పాజిటివ్ నిర్ధారణ అయింది. ప్రస్తుతం ఆ చిన్నారిని ఆస్పత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు సమాచారం. కరోనా కేసులు వ్యాప్తి చెందుతుండటంతో అధికారులు అప్రమత్తమయ్యారు. ఎక్కడికక్కడ ప్రజలకు సూచనలు చేస్తున్నారు. గుంపులుగా గుమిగూడకూడదని.. రైల్వే స్టేషన్స్, బస్ స్టేషన్స్, పబ్లిక్ స్థలాల్లో కొవిడ్ నియమాలు తప్పనిసరిగా పాటించాలని చెబుతున్నారు. రద్దీ ప్రదేశాల్లో మాస్కులు ధరించాలని హెచ్చరిస్తున్నారు.
జాగ్రత్తలు ఇలా...
జ్వరం, దగ్గు, జలుబు, గొంతు నొప్పి లక్షణాలు కనిపిస్తే ఇంట్లో విడిగా ఉండాలి. తరచూ శానిటైజర్ తో చేతులు శుభ్రం చేసుకోవాలి. ప్రయాణాల్లోనూ.. జనసమూహాల్లో ఉన్నప్పుడు మాస్కులు వాడాలి. వైద్యుల సలహాలు, సూచనలు ప్రకారం మందులు వాడాలి. అప్రమత్తంగా ఉండండి... డాక్టర్ ఉమాగౌరీ

మొదటి పేజీ తరువాయి

## ఎన్డీయే ప్రభుత్వం ఈసారైనా రేవంత్‌రెడ్డిపై చర్యలు తీసుకుంటుందా?: కేటీఆర్



ఈ కబురు,హైదరాబాద్:: కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ఏటీఎంలా మారిందని భారాస కార్య నిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. దర్యాప్తు సంస్థలు కూడా ఈ విషయాన్ని ధ్రువీకరిస్తున్నాయన్నారు. ఈమేరకు 'ఎక్స్' వేదికగా ఆయన పోస్టు చేశారు. "నేషనల్ హెరాల్డ్ కేసు ఛార్జ్‌షీట్‌లో రేవంత్‌రెడ్డి పేరును ఈడీ చేర్చింది. యంగ్ ఇండియా సంస్థకు విరాళాలు ఇస్తే పదవులు ఇప్పిస్తానని ప్రలోభపెట్టారని అందులో పేర్కొంది.

కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం ఈసారైనా రేవంత్‌రెడ్డిపై చర్యలు తీసుకుంటుందా? లేదా అమృత్ పథకం వంటి స్కామ్‌ల తరహాలో వదిలిపెడతారా అనేది మిలియన్ డాలర్ల ప్రశ్న. మరోవైపు రోజురోజుకూ పెరుగుతున్న అంతర్గత కుమ్ములాటలతో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా కకావికలమైంది" అని కేటీఆర్ పేర్కొన్నారు

మొదటి పేజీ తరువాయి

## కేసీఆర్ చుట్టూ ఉన్న దెయ్యాల వల్ల




ఈ కబురు,హైదరాబాద్: 'మా నాయకుడు కేసీఆర్ .. ఆయన నాయకత్వంలోనే రాష్ట్రం బాగుపడుతుంది' అని ఎమ్మెల్సీ కవిత అన్నారు. అమెరికా పర్యటన ముగించుకొని హైదరాబాద్ చేరుకున్న ఆమెకు శంషాబాద్ ఎయిర్ పోర్టులో జాగృతి కార్యకర్తలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కవిత మీడియాతో మాట్లాడారు.

"వరంగల్ సభ తర్వాత రెండు వారాల క్రితం నా తండ్రి, భారాస అధినేత కేసీఆర్‌కు లేఖ రాశా. నా అభిప్రాయాలు లేఖ ద్వారా స్పష్టం చేశా. అంతర్గతంగా రాసిన లేఖ ఎలా బయటికి వచ్చిందో అర్థం కావడం లేదు. దీని వెనుక ఎవరు ఉన్నారో తెలియదు. నా కుమారుడి గ్రాడ్యుయేషన్ వేడుక పూర్తి చేసుకొని అమెరికా నుంచి వచ్చే లోపు లేఖ బహిర్గతం అయింది. దానిపై హంగామా నడుస్తున్నట్టు తెలిసింది. కుట్రలు కుతంత్రాలు జరుగుతున్నాయని మొన్ననే చెప్పాను. నేను అంతర్గతంగా కేసీఆర్‌కు రాసిన ఉత్తరం బహిర్గతం కావడంపై పార్టీలో ఉన్న అందరం ఆలోచించుకోవాల్సిన విషయం. పార్టీలో నాయకులు అనుకుంటున్న విషయాలే నేను లేఖలో ప్రస్తావించాను. గతంలోనూ నా తండ్రికి అంతర్గతంగా లేఖలు రాశా. కేసీఆర్ కుమార్తెనైన నేను రాసిన లేఖ లీక్ అయింది. దీన్ని బట్టి పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. నా పరిస్థితే ఇలా ఉంటే మిగిలిన వారి పరిస్థితేంటి? నా లేఖ లీక్ వెనుక ఎవరో ఉండి ఉండొచ్చు.

కేసీఆర్ దేవుడు.. ఆయన చుట్టూ దెయ్యాలు ఉన్నాయి. వాటి వల్లే పార్టీకి నష్టం. మా నాయకుడు కేసీఆర్ .. ఆయన నాయకత్వంలోనే రాష్ట్రం బాగుపడుతుంది. కేసీఆర్ నాయకత్వంలోనే భారాస పార్టీ ముందుకెళ్తుంది.కోవర్టులను పక్కకు తప్పిస్తే పార్టీ బాగుపడుతుంది. పార్టీలో చిన్న చిన్న లోపాలను చర్చించుకోవాల్సిన అవసరముంది. నా తండ్రికి నేను రెగ్యులర్‌గా లేఖలు రాస్తా. ఇందులో వ్యక్తిగత ఎజెండా ఏమీ లేదు. నా లేఖ చూసి కాంగ్రెస్, భాజపా సంబర పడ్సాలిన పనిలేదు" అని కవిత అన్నారు. ఎల్కతుర్తి సభ తర్వాత పాజిటివ్, నెగిటివ్ ఫీడ్ బ్యాక్ పేరుతో భారాస అధినేత కేసీఆర్‌కు ఇటీవల కవిత రాసిన లేఖ బయటికొచ్చింది. ఈ లేఖ రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశం కావడంతో ఆమె స్పందించారు.

మొదటి పేజీ తరువాయి

# ఏ తప్పూ చేయకుంటే నోటీసు ఇవ్వగానే ఉలుకు ఎందుకు?: మంత్రి ఉత్తమ్

ఈ కబురు,హైదరాబాద్: కాళేశ్వరంలో అక్రమాలు తేల్చేందుకే దేశంలోనే పేరు మోసిన సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి ఆధ్వర్యంలో కమిషన్ వేశామని తెలంగాణ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి సీతక్కతో కలిసి మీడియాతో మాట్లాడారు. ఏ తప్పూ చేయకుంటే నోటీసు ఇవ్వగానే అంత ఉలుకు ఎందుకని ప్రశ్నించారు. నోటీసు ఇవ్వగానే కమిషన్‌ను తప్పుబడుతూ మాట్లాడటం విచారకరమన్న ఉత్తమ్.. ఇందిరగాంధీ లాంటి వాళ్లే కమిషన్ ముందు విచారణకు హాజరయ్యారని గుర్తు చేశారు. నోటీసులు ఇచ్చాక జ్యుడీషియల్ కమిషన్‌నే కించపరిచేలా మాట్లాడుతున్నారని విమర్శించారు. చట్టపరమైన చర్యలు తీసుకునేందుకే జ్యుడీషియల్ కమిషన్ వేశామన్నారు.
"బాంబులు వేశారని చెబుతున్నారు.. అప్పుడు మీరే ప్రభుత్వంలో ఉన్నారు. మేడిగడ్డపై బాంబులు వేస్తే అప్పుడు ఎఫ్ఐఆర్‌లో ఎందుకు పేర్కొనలేదు. కాళేశ్వరం ప్రాజెక్టును తెల్ల ఏనుగుతో పోల్చుతూ కాగ్ నివేదికలో పేర్కొంది. భారాస నేతలు జేబులు నింపుకొనేందుకు మేడిగడ్డ ప్రాజెక్టు ప్రాంతం మార్చారు. డీపీఆర్‌లో పేర్కొన్న ప్రదేశం కాకుండా మరోచోట ప్రాజెక్టు కట్టారు. నాలుగు రెట్లు వ్యయం పెరిగిన ప్రాజెక్టుతో అదనపు ఆయకట్టు నామమాత్రంగా పెరిగింది. కేవలం కమీషన్ల కోసమే ప్రాజెక్టు ప్రాంతం మార్చారు. కాళేశ్వరం తెల్ల ఏనుగుగా మారబోతోందని కేంద్ర సంస్థలు చెప్పాయి. భారాస ఎంపీల మద్దతుతోనే ఎన్డీఎస్ఏ చట్టం వచ్చింది. కాళేశ్వరం డీపీఆర్, రీడిజైన్, నిర్మాణంలో లోపాలున్నాయని ఎన్డీఎస్ఏ చెప్పింది. ప్రాజెక్టును పునఃవినియోగంలోకి తేవడంపై మేం చాలా అధ్యయనం చేస్తున్నాం. ప్రాజెక్టు పునాదుల్లోనే ఎన్నో లోపాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. కూలిపోయిన ప్రాజెక్టును అద్భుతమని నిస్సిగ్గుగా మాట్లాడుతున్నారు. జ్యుడీషియల్ కమిషన్ ముందు హాజరై వాళ్ల వాదన ఏంటో వినిపించాలి" అని ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు.




మొదటి పేజీ తరువాయి

## హైదరాబాద్‌లో గ్లోబల్ సెంటర్ ఆఫ్ మిల్లెట్స్ ఏర్పాటు: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

హైదరాబాద్‌లో ఏర్పాటు కానున్న ఈ కేంద్రంలో సెంట్రల్ ఇన్‌స్ట్రుమెంటేషన్ ల్యాబ్, ఇంటర్నేషనల్ హాస్టల్, మిల్లెట్స్ మ్యూజియం, రీసెర్చ్ ఫామ్‌లు, ట్రైనింగ్ రూమ్‌లు, ఇంటర్నేషనల్ గెస్ట్ హౌస్ ఉంటాయని వివరించారు. అలాగే జీనోమ్ ఎడిటింగ్ గ్రీన్ హౌజ్‌లు, స్పీడ్ బ్రీడింగ్ ల్యాబ్స్, ఫినోమిక్స్ ల్యాబ్స్ వంటి ఆధునిక పరిశోధనా వసతులు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. వికసిత్ భారత్ కింద రూ.60 వేల కోట్లతో ఐటీఐల అప్‌గ్రేడేషన్ కోసం హైదరాబాద్‌తో పాటు భువనేశ్వర్, చెన్నై, కాన్పూర్, లుథియానాలో 'ట్రైనింగ్ ఫర్ ట్రైనర్స్'సెంటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు కిషన్‌రెడ్డి తెలిపారు. రైల్వే సెక్యూరిటీకి సంబంధించి 'కవచ్ సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్'సంస్థను రూ.300 కోట్లతో సికింద్రాబాద్‌లో ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని చెప్పారు.

**కాళేశ్వరంపై సీబీఐ విచారణ చేయాలి..**

కాళేశ్వరం అక్రమాలపై సీబీఐతో విచారణ జరిపించాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా డిమాండ్ చేస్తున్నట్టు కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి బీటలు పడుతున్నాయని, బీఆర్ఎస్ పార్టీ మునిగిపోతున్న నావలా మారిందని అన్నారు. కుటుంబ పార్టీలు అత్యంత ప్రమాదకరమని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్‌లో డాడీ-డాటర్ లేఖ ఒక డ్రామా అని కొట్టిపారేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయం బీజేపీయే అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక 'ట్రిపుల్ ఆర్ ట్యాక్స్' పేరిట భారీ వసూళ్లు జరుగుతున్నాయని ఆరోపించారు. నేషనల్ హెరాల్డ్ కేసు దర్యాప్తు చట్టబద్ధంగా సాగుతుందని అన్నారు. రాష్ట్రంలో అకాల వర్షాలతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ధాన్యం కొనుగోళ్లపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. కేంద్రంతో రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 53 లక్షల టన్నుల ధాన్యాన్ని సేకరించేందుకు ఒప్పందం కుదుర్చుకుందని, అంతకంటే ఎక్కువ సేకరించినా పూర్తి వ్యయాన్ని కేంద్రం భరిస్తుందని హామీ ఇచ్చారు.





# కోటాలోనే విద్యార్థులు ఎందుకు చనిపోతున్నారు?..

## ప్రభుత్వాన్ని నిలదీసిన సుప్రీం

మొదటి పేజీ తరువాయి

**రాజస్థాన్‌లోని కోటాలోనే విద్యార్థుల ఆత్మహత్యలు ఎందుకు చోటుచేసుకుంటున్నాయంటూ ఆ రాష్ట్ర ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు ప్రశ్నించింది.**

ఈ కబురు: రాజస్థాన్‌లో విద్యార్థుల వరుస ఆత్మహత్యలపై సర్వోన్నత న్యాయస్థానం తీవ్ర ఆందోళన వ్యక్తంచేసింది. కోటాలోనే ఇవి ఎందుకు చోటుచేసుకుంటున్నాయంటూ ఆ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. ఈ ఏడాది ఇప్పటికే 14 మంది విద్యార్థులు బలవంతంగా ప్రాణాలు తీసుకోవడాన్ని తీవ్రంగా పరిగణించిన సుప్రీంకోర్టు.. రాష్ట్ర ప్రభుత్వంగా ఏం చేస్తున్నారంటూ నిలదీసింది. కోటా, ఐఐటీ ఖరగ్‌పుర్‌లకు చెందిన ఇద్దరు విద్యార్థుల ఆత్మహత్యల కేసులను విచారించిన జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ ఆర్.మహదేవన్‌ల ధర్మాసనం.. ఎఫ్ఐఆర్ నమోదులో పోలీసుల వైఖరిని తప్పుపట్టింది. ఐఐటీ ఖరగ్‌పుర్‌కు చెందిన విద్యార్థి (22) ఆత్మహత్యకు సంబంధించిన కేసును సుప్రీం విచారించింది. మే 4న హాస్టల్ గదిలో ఉరివేసుకొని మరణించగా.. పోలీసులు మాత్రం మే 8న ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. కేసు నమోదుకు నాలుగు రోజులు ఆలస్యం ఎందుకు అయ్యిందని సంబంధిత పోలీసు అధికారిని ధర్మాసనం ప్రశ్నించింది. ఈ కేసులను తేలికగా తీసుకోవద్దని, చాలా తీవ్రత కలిగిన అంశాలని పేర్కొంది. ఉన్నత విద్యాసంస్థల్లో విద్యార్థుల వరుస ఆత్మహత్యలకు సంబంధించి మార్చి 24న ఇచ్చిన తీర్పును ప్రస్తావించిన న్యాయస్థానం.. ఇటువంటి కేసుల్లో ఎఫ్ఐఆర్ త్వరగా నమోదుచేయడం ఎంతో ముఖ్యమని స్పష్టం చేసింది. ఈ సందర్భంగా పోలీసు అధికారి, ఐఐటీ ఖరగ్‌పుర్ తరఫు న్యాయవాది ఇచ్చిన వివరణలపై సుప్రీం ధర్మాసనం అసంతృప్తి వ్యక్తంచేసింది. కోటాలో నీట్ కు సన్నద్ధమవుతోన్న విద్యార్థిని ఆత్మహత్య చేసుకోగా.. ఎఫ్ఐఆర్ నమోదు చేయకపోవడాన్ని ధర్మాసనం తప్పుపట్టింది. గతంలో న్యాయస్థానం ఇచ్చిన తీర్పును ధిక్కరిస్తున్నారని, ఎఫ్ఐఆర్ ఎందుకు నమోదు చేయలేదని నిలదీసింది. సంబంధిత పోలీసు అధికారి విధి నిర్వహణలో విఫలమయ్యారని, కోర్టు ఆదేశాలను ఆయన పాటించలేదని పేర్కొంది. దీనిపై జులై 14 సదరు పోలీసు అధికారి హాజరై వివరణ ఇవ్వాలని సమన్లు జారీచేసింది. "రాష్ట్ర ప్రభుత్వంగా ఏం చేస్తున్నారు? కోటాలోనే విద్యార్థులు ఎందుకు ఆత్మహత్య చేసుకుంటున్నారు? ఈ విషయంపై ఎందుకు ఆలోచించడం లేదు? అని రాజస్థాన్ ప్రభుత్వం తరఫు న్యాయవాదిని సుప్రీం ధర్మాసనం ప్రశ్నించింది. ఇందుకు న్యాయవాది బదులిస్తూ.. ఆత్మహత్యల కేసులను పరిశీలించేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేశామని చెప్పారు.

మొదటి పేజీ తరువాయి

# మహిళల హక్కుల్లో ప్రసూతి సెలవులు కీలకమైనవి..!

ప్రసూతి సెలవులు మహిళల మాతృత్వపు లబ్ధిల్లో అత్యంత కీలకమైనవని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది.

ఈ కబురు: మహిళలకు ప్రసూతి సెలవులను దేశ అత్యున్నత న్యాయస్థానం మరోసారి సమర్థించింది. వారు మాతృత్వపు లబ్ధి, సంతానం పొందే హక్కుల్లో ఇవి అత్యంత కీలకమైనవని అభివర్ణించింది. ఏ సంస్థ స్త్రీలకు ఉన్న ప్రసూతి సెలవు హక్కును హరించలేదని న్యాయస్థానం వెల్లడించింది.

తమిళనాడుకు చెందిన ఓ ప్రభుత్వ ఉపాధ్యాయినికి రెండో వివాహం అనంతరం బిడ్డకు జన్మనిచ్చేందుకు ప్రసూతి సెలవులను నిరాకరించారు. దీంతో ఆమె అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. తన మొదటి వివాహం నుంచి ఇద్దరు బిడ్డలకు జన్మనివ్వడంతో.. తాజాగా మరోసారి ప్రసూతి సెలవులకు నిరాకరించినట్లు వెల్లడించారు. తమిళనాడు రాష్ట్ర నిబంధనల ప్రకారం తొలి ఇద్దరు పిల్లలకు మహిళలు ప్రసూతి లబ్ధిని పొందే అవకాశం ఉంది.

తాను రెండో వివాహం చేసుకొన్న అనంతరం ప్రభుత్వ ఉద్యోగంలో చేరినట్లు ఆ ఉపాధ్యాయిని న్యాయస్థానం దృష్టికి తీసుకొచ్చారు. అంతేకాదు.. తన రెండు కాన్పులకు ఎటువంటి ప్రసూతి సెలవులు వాడుకోలేదన్నారు. ఈ సందర్భంగా ఆమె తరఫున వాదిస్తున్న న్యాయవాది కేవీ ముత్తుకుమార్ స్పందిస్తూ.. ఆమె ప్రాథమిక హక్కులను హరించేలా రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం ఉందని పేర్కొన్నారు.



మొదటి పేజీ తరువాయి

# తెలంగాణ అభివృద్ధి కోసం మరో 50 సార్లయినా ప్రధానిని కలుస్తా

చెరువు మీద అలిగి కదుక్కోకుంటే ఎలా?..దిగిపోయిన ఆయన (కేసీఆర్) చెరువు మీద అలిగి ఫామ్ హౌస్‌లో పడుకుంటే ఏమైంది?.. ప్రజలు ఇంటికి పంపే పరిస్థితి వచ్చింది.. నేను అలాంటి తప్పులు చేయను.. ఎవరు ఏమనుకున్నా పర్వాలేదు..' అని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంలో రూ.494 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులన ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జహీరా బాద్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడారు.

ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా మారుస్తాం

'రాష్ట్ర ప్రజలు మాపై విశ్వాసంతో ఓట్లేసి గెలిపించారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు అమలు చేస్తూ పారదర్శక పాలన అందించడం ద్వారా వారి విశ్వాసాన్ని కాపాడుకుంటాం. ఐటీ, ఫార్మా, ఇతర పరిశ్రమలు రావ దం ద్వారా ఆదాయం పెరుగుతుంది. ఈ ఆదాయాన్ని పేదలకు పంచాలనే లక్ష్యంతో మేం పని చేస్తున్నాం. ప్రజలు మాకు అండగా నిలిస్తే తెలంగాణను దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా తీర్చి దిద్దుతాం. ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా మారుస్తాం. హైదరాబాద్ నగరాన్ని న్యూయార్క్, టోక్యో వంటి నగరాలతో పోటీ పడే విధంగా అభివృద్ధి చేస్తాం. ఫ్యూచర్ సిటీ, ఆర్ఆర్ఆర్, మెట్రో, ఫార్మాసిటీ అన్నిటినీ అభివృద్ధి చేసి ప్రజలకు అంకితం ఇచ్చే వరకు నిద్రపోను..' అని రేవంత్ అన్నారు.

అదానీ, అంబానీలతో పోటీ పడేలా ఆడబిడ్డలకు అవకాశాలు

'రాష్ట్రంలో మహిళలకు ఉచితబస్సు పథకం కోసం ఇప్పటికే రూ.5,500 కోట్లు ఖర్చు చేశాం. మహిళా సంఘాల ద్వారా 600 బస్సులు కొనుగోలు చేసి ఆర్టీసీకి అద్దెకు ఇచ్చాం. వెయ్యి మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తికి విద్యుత్ శాఖతో ఒప్పందాల ద్వారా తెలంగాణ మహిళలు అదానీ, అంబానీలతో పోటీ పడే స్థాయిలో అవకాశాలు కల్పిస్తున్నాం. అమ్మ ఆదర్శ పాఠశాలల పేరుతో ప్రభుత్వ పాఠశాలల నిర్వహణను మహిళలకే అప్పగించాం. మహిళా సంఘాలకు పెట్రోల్ బంక్‌లు ఇచ్చాం. ఇందిరమ్మను ఆదర్శంగా తీసుకుని.. సోనియాగాంధీ నాయకత్వంలో ఆడబిడ్డలను ఆర్థికంగా నిలబెట్టే ప్రయత్నం చేస్తున్నాం. రాబోయే రోజుల్లో రూ.21 వేల కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలు ఇచ్చి కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం..' అని సీఎం చెప్పారు.

యువత నమ్మకాన్ని నిలబెట్టుకుంటున్నాం..

'తెలంగాణ ఉద్యమంలో ముందున్న లక్షలాది మంది యువతకు గత ప్రభుత్వ హయాంలో ఉద్యోగాలు రాలేదు. కేసీఆర్ పదేళ్ల పాలనలో ఆయన కుటుంబంలో నలుగురికి మాత్రం ఉద్యోగాలు వచ్చాయి. నేను సీఎంగా బాధ్యతలు తీసుకున్నాక 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశాం. ప్రైవేటు రంగంలో లక్ష ఉద్యోగాలు ఇచ్చి యువతలో మాపై ఉన్న విశ్వాసాన్ని, నమ్మకాన్ని నిలబెట్టుకునే ప్రయత్నం చేస్తున్నాం. ఈ 15 నెలల్లోనే రూ.3 లక్షల కోట్ల విదేశీ పెట్టుబడులు రాష్ట్రానికి తెచ్చి పారిశ్రామికంగా అభివృద్ధి చేసే ప్రయత్నం చేస్తున్నాం. వీటన్నింటికీ ప్రజల ఆశీర్వాదం ఉండాలి. ప్రజలు ఆశ్వీర్వదిస్తేనే రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడం సాధ్యమవుతుంది. ప్రజల ఆశీర్వాదంతోనే రాష్ట్రంలో 25.55 లక్షల మంది రైతు కుటుంబాలకు రూ.20,617 కోట్ల రుణమాఫీ చేశాం. వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. రైతుబరోసా ఆర్థిక సాయాన్ని రూ.12 వేలకు పెంచాం. భూమిలేని నిరుపేదలకు రూ.12 వేల ఆర్థిక సాయం అందిస్తున్నాం. సన్న ధాన్యానికి రూ.500 బోనస్ ఇస్తున్నాం..' అని ముఖ్యమంత్రి తెలిపారు.

ప్రతిపక్ష నేత అసెంబ్లీకి రావాలి

'రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషికి ప్రతిపక్షాల సహకారం కూడా కావాలి. ప్రతిపక్ష నాయకుడికి విజ్ఞప్తి చేస్తున్నా.. రండి.. అసెంబ్లీకి వచ్చి మాట్లాడండి.. 40 ఏళ్ల రాజకీయ అనుభవంతో సూచనలు ఇవ్వండి.. ఎక్కడైనా తప్పులు చేస్తే సరిదిద్దుకుంటాం..అలా కాకుండా అధికారంలో ఉంటేనే అసెంబ్లీకి వస్తా.. లేకపోతే ఫాంహౌస్‌లో పడుకుంటానంటే ప్రజలే విచక్షణతో నిర్ణయం తీసుకుంటారు.

నేను 20 ఏళ్లు ప్రజల గొంతుకై నిలిచా

నేను ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా, జెడ్పీటీసీగా, ఎంపీగా.. ఇలా 20 ఏళ్లు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఏ ఒక్కరోజూ సెలవు తీసుకోలేదు. ప్రజల సమస్యలకు గొంతుకనై పనిచేశా. నేను 20 ఏళ్లుగా ప్రజల పక్షాన పనిచేశాను కాబట్టే ప్రజలు నాకు సీఎంగా అవకాశం కల్పించారు. నా వద్దకు చిన్నోడు వచ్చినా.. పెద్దోడు వచ్చినా.. ఉన్నోడు వచ్చినా.. పేదోడు వచ్చినా.. అందరినీ కలిసి.. చేతనైన సాయం చేస్తున్నా..' అని రేవంత్ చెప్పారు. సభలో మంత్రులు దామోదర రాజనర్సింహ, కొండా సురేఖ, ఎంపీ సురేష్ షెట్కార్, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జగ్గారెడ్డి, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.





# ఐటీ రంగం అభివృద్ధిలో ప్రభుత్వం కీలకపాత్ర




. ప్రతి గ్రాడ్యుయేట్‌కు పరిశ్రమకు సంబంధించిన నైపుణ్యాలను అందించాలన్న సీఎం ఆశయాన్ని ఆయన ప్రస్తావించారు. ఐటీఐలను అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్‌లుగా మార్చడం ద్వారా విద్యార్థులందరికీ వంద శాతం ఉద్యోగాలు లభిస్తాయని ఆయన అన్నారు. హైదరాబాద్‌ను భారతదేశానికి నైపుణ్య రాజధానిగా మార్చాలని ఆయన ఆకాంక్షించారు. పరిశ్రమ, విద్యా సంస్థల సహకారం, మార్కెట్ డిమాండ్ నైపుణ్యాలను అందించడం, విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌లను కల్పించడం వంటి అంశాల ప్రాముఖ్యతలను ఈ సమావేశంలో మంత్రి వివరించారు. ఇందులో ప్రధానంగా ఒప్పందం ద్వారా ఇంజినీరింగ్, నాన్‌ఇంజినీరింగ్ విద్యార్థులు, టీజీసీహెచ్‌ఈ పరిధిలోని యూనివర్శిటీలు, కాలేజీలు, సంస్థల అధ్యాపకులకు ఎమర్జింగ్ టెక్నాలజీలలో నైపుణ్యాలను మెరుగుపరచడానికి శిక్షణా కార్యక్రమాలను అమలు చేయనున్నారు. మైక్రోలెర్నింగ్ కంటెంట్, ఫౌండేషన్, డీప్‌స్కిల్లింగ్ కోర్సులతో పాటు ఎంబెడెడ్ సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ అండ్ టెస్టింగ్‌లో ప్రత్యేకమైన ఆఫ్‌లైన్ కోర్సులను అందించనున్నారు. నాస్కామ్ తెలంగాణ రాష్ట్రంలో మూడు సంవత్సరాల కాలంలో ఏటా ఒక లక్ష మంది అభ్యాసకులకు నైపుణ్యాన్ని పెంపొందించనుంది. తద్వారా కోర్సులు పూర్తి చేసిన వారికి ఎస్ఎస్ సీ నాస్కామ్ టాలెంట్ కనెక్ట్ ద్వారా ఉపాధి అవకాశాలు కల్పిస్తారు. ఉన్నత విద్యను పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా మార్చడానికి, డిజిటల్ మార్కెటింగ్, సైబర్‌సెక్యూరిటీ, ఫిన్‌టెక్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సస్టైనబుల్ సైన్సెస్ వంటి కొత్త డొమైన్‌లలో సాంకేతికఆధారిత కోర్సులను ప్రవేశపెడుతోంది. నాస్కామ్ ఐటీఐటీఈఎస్ సెక్టార్ స్కిల్స్ కౌన్సిల్ సీఈఓ డా. అభిలాష గౌర్ మాట్లాడుతూ, భారతదేశంలో ఐటీ పరిశ్రమ అభివృద్ధికి నాస్కామ్ చేసిన కృషిని తెలియజేశారు. ఈ రంగంలో నైపుణ్య అభివృద్ధిని బలోపేతం చేయడానికి తీసుకోవాల్సిన కార్యక్రమాలను ఆమె వివరించారు. టీజీసీహెచ్‌ఈ చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ, ఉన్నత విద్యను పరిశ్రమ డిమాండ్‌లకు అనుగుణంగా మార్చడానికి ఉన్నత విద్యా మండలి చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. అండర్ గ్రాడ్యుయేట్ స్థాయిలో చేపట్టిన సమగ్ర పాఠ్య ప్రణాళిక సంస్కరణలను వివరించారు. తద్వారా ప్రతి విద్యార్థి డిజిటల్ మార్కెటింగ్, సైబర్‌సెక్యూరిటీ, ఫిన్‌టెక్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సస్టైనబుల్ సైన్సెస్ వంటి అభివృద్ధి చెందుతున్న రంగాలలో సాంకేతిక ఆధారిత కోర్సులను నేర్చుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా గ్రాడ్యుయేట్ల ఉపాధి అవకాశాలను మెరుగుపరచడంలో ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్‌లు పురుషోత్తం, ఎస్.కె మహమూద్, సెక్రటరీ శ్రీరామ్ వెంకటేశ్, యూనివర్శిటీల ఉపకులపతులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ కులగణనను దేశవ్యాప్తం చేయండి



ఈ కబురు,హైదరాబాద్: దేశంలో సామాజిక న్యాయాన్ని సాధించే దిశగా తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన కులగణన సర్వేను దేశ వ్యాప్తంగా ప్రచారం చేయాలని కాంగ్రెస్ సీనియర్ నేతలు, పార్టీ అధికార ప్రతినిధులకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ సూచించారు. తెలంగాణ తరహా మోడల్‌ను అనుసరించేందుకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేలా కార్యక్రమాలు చేపట్టాలని చెప్పారు. భారత్ జోడో పాదయాత్ర సందర్భంగా, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం జనగణన చేసి చూపించి దేశానికే మార్గదర్శిగా నిలిచిన అంశాన్ని ప్రజలకు వివరించాలని, ఈ విషయంలో కాంగ్రెస్‌కు ఉన్న నిబద్ధతను చాటి చెప్పాలని సూచించారు. దేశంలోని అణగారిన వర్గాలకు విద్య, ఉపాధి, రాజకీయ అంశాల్లో న్యాయం చేసేలా జనగణనలో భాగంగా కులగణను ఎప్పట్లోగా కేంద్రం పూర్తి చేస్తుందో చెప్పాలంటూ బలంగా డిమాండ్ చేయాలని అన్నారు. శుక్రవారం ఇందిరా భవన్‌లోని పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ అధికార ప్రతినిధులు, ముఖ్య నేతలతో కులగణన అంశంపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాహుల్‌గాంధీ పాల్గొనగా, ఖర్గే వర్చువల్‌గా హాజరయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణలో కులగణన సర్వే నిర్వహించిన తీరు, ప్రశ్నాపత్రం, వివిధ వర్గాల భాగస్వామ్యం, అసెంబ్లీ తీర్మానం వంటి అంశాలను పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అత్యంత పారదర్శకంగా, పూర్తి నిబద్ధతతో పూర్తి చేయడమే కాకుండా విద్యా, ఉపాధి, రాజకీయ రంగాల్లో దీనిని అమలు పరిచేలా తీసుకుంటున్న చర్యలను సమావేశం దృష్టికి తెచ్చారు.

సైద్ధాంతిక నిబద్ధతకు నిదర్శనం: ఖర్గే

సమావేశంలో ప్రారంబోపన్యాసం చేసిన ఖర్గే.. తెలంగాణలో కులగణన చేపట్టడాన్ని మరోసారి అభినందించారు. 'తెలంగాణలో జరిగిన కుల సర్వే సమాజం, నిపుణులు, ప్రభుత్వం అందరూ పాల్గొన్న ఒక నమూనాను ప్రదర్శించింది. కేంద్ర ప్రభుత్వం కూడా ఇలాంటి ప్రజా, స్నేహపూర్వక, పారదర్శక నమూనాను అవలంబించాలని మేము కోరుకుంటున్నాం. ఈ ప్రక్రియలో సహకరించడానికి సిద్ధంగా ఉన్నాం..'అని అన్నారు. కులగణన సామాజిక న్యాయం కోసం జరిగే పోరాటం మాత్రమే కాదని, రాజ్యాంగం ఆత్మను కాపాడుకునే పోరాటమని పేర్కొన్నారు. కులగణన అంశాన్ని కేవలం ఎన్నికల అంశంగా పరిగణించవద్దని, ఇది పార్టీ సైద్ధాంతిక నిబద్ధతకు నిదర్శనం అన్న విషయం గుర్తుంచుకోవాలని అన్నారు. పార్టీ అధికార ప్రతినిధులుగా కులగణన అంశాన్ని వాస్తవాలతో, సున్నితత్వంతో, భయం లేకుండా ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఖర్గే సూచించారు. ప్రైవేటు విద్యా సంస్థల్లో దళిత, ఓబీసీ, ఆదివాసీ విద్యార్థులకు రిజర్వేషన్లు కల్పిస్తూ రాజ్యాంగంలోని ఆర్టికల్ 15(5)ని వెంటనే అమలు చేసేలా గొంతును పెంచాల్సిన అవసరం ఉందని అన్నారు.

ప్రజాస్వామ్యం నైతిక బాధ్యత: రాహుల్

పార్టీ మేనిఫెస్టోలో, పార్లమెంటులో, వీధుల్లో, సామాజిక న్యాయం గురించి చర్చించాల్సిన ప్రతి వేదికపై కాంగ్రెస్ దీనిని లేవనెత్తిందని రాహుల్‌గాంధీ గుర్తు చేశారు. తాము హామీ ఇచ్చినట్లుగా తెలంగాణలో అమలు చేసి చూపామన్నారు. కులగణన భారత ప్రజాస్వామ్యం నైతిక బాధ్యత అని పేర్కొన్నారు. కులగణనపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన సందర్భంగా మహేశ్‌గౌడ్ మాట్లాడుతూ.. కులగణనతో రాష్ట్రంలో కులాల వారీగా లెక్కలు తేలాయని, వీటి ఆధారంగా ఎవరికి ఎంత రిజర్వేషన్లు దక్కాలో తెలిసిందని అన్నారు. రాష్ట్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతూ అసెంబ్లీలో తీర్మానించి కేంద్రం ఆమోదానికి పంపామని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల అమలుకు కృషి చేస్తున్నామన్నారు.

# కల్వకుంట్ల కుటుంబంలో విభేదాలంటే ఎవరైనా నమ్ముతారా?: కోమటిరెడ్డి

**భారాసకు భవిష్యత్తు లేదని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు.**

ఈకబురు,హైదరాబాద్: భారాసకు భవిష్యత్తు లేదని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. మాజీ సీఎం కేసీఆర్‌కు ఆయన కుమార్తె, ఎమ్మెల్సీ కవిత రాసినట్లు బయటకు వచ్చిన లేఖపై ఆయన స్పందించారు. ఆ లేఖ.. ఓ జోక్ అని వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కోమటిరెడ్డి మాట్లాడారు.

''మాజీ ఎంపీ, ప్రస్తుత ఎమ్మెల్సీ రాసే లేఖ ఓ పద్ధతిగా ఉందా? ఆ లేఖను సృష్టించాల్సిన అవసరం మాకేంటి? భారాసలో చీలిక ఏమీ లేదు.. ఇదంతా ఓ డ్రామా. దానిలో భాగమే ఈ లేఖ. తండ్రికి లేఖ రాయాల్సిన అవసరమేంటి? ఆమె నేరుగా చెప్పొచ్చు కదా! కల్వకుంట్ల కుటుంబంలో విభేదాలు వస్తాయంటే ఎవరైనా నమ్ముతారా? వారు గొడవపడరు.. ఒకవేళ అలా జరిగితే అది ఆస్తుల గురించే అవుతుంది'' అని కోమటిరెడ్డి వ్యాఖ్యానించారు.



# గడ్చిరోలి ఎన్‌కౌంటర్‌లో నలుగురు మావోయిస్టులు మృతి

మొదటి పేజీ తరువాయి



ఈ కబురు,గడ్చిరోలి: మహారాష్ట్రఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో నలుగురు మావోయిస్టులు మృతి చెందారు. పోలీస్ స్పెషల్ కమాండో యూనిట్ సీ60, సీఆర్‌పీఎఫ్ సంయుక్తంగా గడ్చిరోలి జిల్లాలో ఆపరేషన్ చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు. కవండే ప్రాంతంలో ఇటీవల ప్రారంభించిన ఫార్వార్డ్ ఆపరేటింగ్ బేస్ (ఎఫ్‌వోబీ) సమీపంలో మావోయిస్టులు ఉన్నట్లు అందిన సమాచారం ఆధారంగా గురువారం మధ్యాహ్నం ఆపరేషన్ నిర్వహించినట్లు తెలిపారు. భారీ వర్షం మధ్య దాదాపు 300 మంది సీ60 కమాండోలు, సీఆర్‌పీఎఫ్ సిబ్బంది ఆపరేషన్ నిర్వహించారని.. ఈ క్రమంలో శుక్రవారం ఉదయం మావోయిస్టులు కాల్పులు జరపడంతో భద్రతా దళాలు సమర్ధమంతంగా తిప్పికొట్టాయని పేర్కొన్నారు.

దాదాపు రెండు గంటల పాటు కాల్పుల అనంతరం భద్రతాదళాలు గాలించగా నలుగురు మావోయిస్టుల మృతదేహాలను గుర్తించినట్లు తెలిపారు. ఘటనా స్థలంలో కొన్ని తుపాకులు, వాకీటాకీ, నక్సల్ సాహిత్యం స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. ఇటీవల ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణ్‌పూర్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు అగ్రనేతతో పాటు 27మంది మావోయిస్టులు మృతిచెందిన విషయం తెలిసిందే.

# 'ఆపరేషన్ సిందూర్' ఉగ్రవాదానికి దీటైన జవాబు: అమిత్ షా

మొదటి పేజీ తరువాయి




**పహల్గాం దాడులతో అన్ని హద్దులూ దాటిన ఉగ్రవాదులను పూర్తిగా నిర్మూలించడానికి.. వారి స్థావరాలపై భారత సైన్యం మెరుపుదాడులు చేసిందని అమిత్ షా పేర్కొన్నారు.**

ఈ కబురు: పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలపై భారత్ జరిపిన ఆపరేషన్ సిందూర్ ఉగ్రవాదానికి దీటైన జవాబు అని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు. పహల్గాం దాడులతో అన్ని హద్దులూ దాటిన ఉగ్రవాదులను పూర్తిగా నిర్మూలించడానికి.. వారి స్థావరాలపై భారత సైన్యం మెరుపుదాడులు చేసిందన్నారు. పాక్‌లో ఉన్న ఉగ్రస్థావరాలను భారత్ బయటపెట్టడంతో.. ఆ దేశం ఉగ్రవాదులను పోషిస్తుందనే నిజం మరోసారి ప్రపంచానికి తెలిసిందన్నారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌ను ప్రపంచమంతా కొనియాడిందని షా పేర్కొన్నారు.

ప్రధాని నరేంద్ర మోదీ బలమైన రాజకీయ సంకల్పం.. నిఘా సంస్థలు అందించిన కచ్చితమైన సమాచారం.. త్రివిధ దళాల అద్భుత ప్రదర్శన వల్లే ఆపరేషన్ సిందూర్ విజయవంతం అయ్యిందని అమిత్ షా అన్నారు. పాక్.. భారత్‌పై క్షిపణులు ప్రయోగించిన సమయంలో దేశాన్ని కాపాడడంలో బీఎస్ఎఫ్ దళాలు ముఖ్యపాత్ర పోషించాయని అమిత్ షా అన్నారు. బంగ్లాదేశ్‌తో సహా అంతర్జాతీయ సరిహద్దులను కాపాడటంలో బీఎస్ఎఫ్ పాత్రను అభినందించారు. పాకిస్థాన్ చేస్తున్న తప్పిదాల వల్ల భారత్ అనేక దశాబ్దాలుగా ఉగ్ర సమస్యను ఎదుర్కొంటుందని పేర్కొన్నారు. మోదీ అధికారంలోకి వచ్చిన నాటినుంచి భారత్ ఉగ్ర దాడులకు గట్టి బదులిస్తోందని అన్నారు. పహల్గాం ఘటన సమయంలో ఉగ్రవాదులు పర్యాటకులను మతం అడిగి మరీ చంపడం దారుణమని ఆవేదన వ్యక్తంచేశారు.

ఆపరేషన్ సిందూర్‌లో 9 ఉగ్రవాద స్థావరాలను భారత సైన్యం ధ్వంసం చేసిందని.. వాటిలో 2 వాటి ప్రధాన ఉగ్ర కార్యాలయాలు ఉన్నాయని తెలిపారు. అయితే ఈ దాడిలో పాక్ ప్రజలకు గానీ, సైనిక స్థావరాలకు గానీ ఎటువంటి నష్టం కలిగించలేదని స్పష్టంచేశారు. కానీ పాక్ సైన్యం మాత్రం నిషేధిత ఉగ్రవాదుల అంత్యక్రియలకు హాజరై.. ఉగ్రవాదానికి మద్దతు పలికారని అమిత్‌షా అన్నారు. వారి చర్యలను ప్రపంచం మొత్తం చూసిందని.. ఉగ్రవాదుల వెనక ఎవరు ఉన్నారనే విషయం అన్ని దేశాలకు అర్థమయ్యిందని తెలిపారు. 1965 నుంచి నేటివరకు దేశ ప్రజల రక్షణ కోసం తమ ప్రాణాలు అర్పించిన 2,000 మందికి పైగా సరిహద్దు గార్డులకు దేశం తరపున నివాళులర్పిస్తున్నట్లు పేర్కొన్నారు.

# తెలంగాణలో ఐపీఎస్ కేడర్ పెంపు..




ఈ కబురు: తొమ్మిదేళ్ల గ్యాప్ తర్వాత తెలంగాణ ఐపీఎస్ కేడర్ బలాన్ని పెంచుతున్నట్లు కేంద్రం ప్రకటించింది. రాష్ట్రంలోని ఐపీఎస్ కేడర్ సంఖ్యను 139 నుంచి 151కు పెంచుతూ గురువారం నాడు డిపార్ట్‌మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ ట్రైనింగ్ (డీవోపీటీ) నోటిఫికేషన్ విడుదల చేసింది. దీంతో రాష్ట్రంలోని సీనియర్ డ్యూటీ పోస్టుల సంఖ్య 76 నుంచి 83కు పెరిగింది. చివరగా 2016లో కొత్త జిల్లాల ఏర్పాటుకు ముందు కేడర్ రివ్యూ జరిగింది. ఈ క్రమంలోనే తాజా రివ్యూలో కొత్తగా ఏర్పడిన జయశంకర్ భూపాలపల్లి, కుమురంభీం ఆసిఫాబాద్, నిర్మల్, జగిత్యాల్, రాజన్న సిర్సిల్ల, కామారెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాలకు కొత్త ఎస్పీ పోస్టులు దక్కాయి. అలాగే రాజకొండకు కమిషనర్ పదవి కూడా మంజూరైంది. రాష్ట్రం ఏర్పడినప్పుడు తెలంగాణలో 112 ఐపీఎస్ పోస్టులుండేవి. వీటిని 2016లో 139కు పెంచగా.. ఇప్పుడు వీటిని 151కు పెంచారు.





## యాపిల్‌కు ట్రంప్ వార్నింగ్..
## భారత్‌లో ఐఫోన్ తయారు చేస్తే..

**వాష్టింగ్టన్:** భారత్‌లోనే కాకుండా ప్రపంచ దేశాల్లో ఎక్కడెక్కడో తయారు చేసిన ఐఫోన్లను అమెరికాలో అమ్ముతామంటే ఉపేక్షించబోనని ప్రముఖ టెక్ దిగ్గజం యాపిల్ కంపెనీకి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరికలు జారీ చేశారు. అమెరికా మినహాయించి ఇతర దేశాల్లో తయారు చేసిన ఐఫోన్‌లను దేశీయంగా అమ్మితే 25 శాతం టారిఫ్ విధిస్తామని స్పష్టం చేశారు.

ఈ మేరకు తన సొంత సోషల్ మీడియా ట్రూత్ సోషల్‌గా ఓ వేదికగా ఓ పోస్టును షేర్ చేశారు. అందులో 'నేను చాలా కాలం క్రితమే నేను ఈ విషయాన్ని యాపిల్ సీఈవో టిమ్‌కుక్ చెప్పాను. అమెరికాలో అమ్మే ఐఫోన్లను అమెరికాలోనే తయారు చేయాలని, విదేశాల్లో కాదని. భారత్‌తో పాటు మరో ఇతర దేశంలోనైనా తయారు చేసిన ఐఫోన్లను ఇక్కడ అమ్మితే వాటిపై యాపిల్ కంపెనీ అమెరికాకు కనీసం 25 శాతం టారిఫ్ చెల్లించాల్సిందే'అని పేర్కొన్నారు.

అయితే, ట్రంప్ విధించే టారిఫ్‌లు యాపిల్ ఒక్క కంపెనీకే పరిమితం అవుతుందా? లేదంటే అన్నీ కంపెనీలపై సుంకం విధిస్తారా? అన్నది స్పష్టంగా తెలియాల్సి ఉంది. మరోవైపు ట్రంప్ వ్యాఖ్యలపై యాపిల్ అధికారికంగా స్పందించాల్సి ఉంది.

మరోవైపు, అమెరికా,చైనా సుంకాల యుద్ధంతో అవరోధాలు తలెత్తుతున్న నేపథ్యంలో యాపిల్ కంపెనీ ఐఫోన్ తయారీకి భారత్ ప్రత్యామ్నాయంగా భావిస్తోంది. ఇందులో భాగంగా భారత్‌లో భారీ ఎత్తున తయారీ రంగంలో పెట్టుపెట్టేందుకు సిద్ధమైంది. కాగా, యాపిల్ నివేదిక ప్రకారం.. జూన్ త్రైమాసికంలో అమెరికాలో అమ్మే ఫోన్లలో ఎక్కువ శాతం భారత్‌లో తయారు చేసినట్లు ఆ సంస్థ వెల్లడించింది.



## కేంద్ర ప్రభుత్వానికి గుడ్ న్యూస్..

# ఆర్‌బీఐ భారీ డివిడెండ్

**కేంద్రానికి ఆర్‌బీఐ గుడ్‌న్యూస్ చెప్పింది. గడిచిన ఆర్థిక సంవత్సరానికి రూ.2.69 లక్షల కోట్లు చెల్లించేందుకు నిర్ణయించింది.**

**ముంబయి:** కేంద్ర ప్రభుత్వానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గుడ్ న్యూస్ చెప్పింది. 202425 ఆర్థిక సంవత్సరానికిగాను డివిడెండ్‌గా రూ.2.69 లక్షల కోట్లు చెల్లించాలని నిర్ణయించింది. 202324 ఆర్థిక సంవత్సరంలో కేంద్రానికి ఆర్‌బీఐ రూ.2.1 లక్షల కోట్లు చెల్లించింది. అప్పటితో పోలిస్తే ఇప్పుడు ఈ మొత్తం 27.4 శాతం మేర పెరిగింది. 202223 ఆర్థిక సంవత్సరానికి ఆర్‌బీఐ రూ.87,416 కోట్లు డివిడెండ్ రూపంలో చెల్లించింది. ఏటికేడు ఈ మొత్తం పెరుగుతూ వస్తోంది.

ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా నేతృత్వంలో ఆర్‌బీఐ కేంద్ర బోర్డు డైరెక్టర్లు నిర్వహించిన 616వ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. పెద్ద మొత్తంలో మిగులు నిధులను బదిలీ చేసేందుకు ఆమోదం తెలిపారు. దేశీయ, అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితులు, రిస్క్ ముప్పును సమీక్షించిన అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆర్‌బీఐ ఓ ప్రకటనలో పేర్కొంది. కంటిజెంట్ రిస్క్ బఫర్ లెవల్‌ను కూడా 6.5 శాతం నుంచి 7.50 శాతానికి పెంచింది.

ఆర్‌బీఐ ఏటా మిగులు నిధులను కేంద్ర ప్రభుత్వానికి డివిడెండ్ రూపంలో చెల్లిస్తుంది. దేశ, విదేశీ సెక్యూరిటీలపై వడ్డీ, సేవలపై రుసుములుకమీషన్లు, విదేశీ మారకపు ద్రవ్యం లావాదేవీలపై లాభం, అనుబంధ సంస్థల నుంచి ప్రతిఫలం రూపేణ ఆర్‌బీఐకు ఆదాయం లభిస్తుంది. కరెన్సీ నోట్ల ముద్రణ, డిపాజిట్లురుణాలపై వడ్డీల చెల్లింపులు, సిబ్బంది జీతభత్యాలుపింఛన్లు, కార్యాలయాల నిర్వహణ ఖర్చులు, ఆకస్మిక పరిస్థితులు తరుగుదలకు కేటాయింపులు వంటి వ్యయాలు ఉంటాయి. ఈ ఆదాయ, వ్యయాల మధ్య తేడానే మిగులు నిధులుగా వ్యవహరిస్తారు. ఈ మిగులు నిధులను కేంద్రానికి ఏటా బదిలీ చేస్తుంది. ఆర్‌బీఐ, ప్రభుత్వ రంగ బ్యాంకుల డివిడెండ్ల రూపంలో ఖజానాకు రూ.2.56 లక్షల కోట్లు సమకూరుతాయని ఇటీవల బడ్జెట్‌లో ప్రభుత్వం అంచనా వేసింది. ఇప్పుడు ఒక్క ఆర్‌బీఐనే అంచనాకు మించి డివిడెండ్ చెల్లించడం గమనార్హం.

## 769 పాయింట్లు లాభపడిన సెన్సెక్స్..
## 24,800 ఎగువకు నిఫ్టీ



**స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. సెన్సెక్స్ 769 పాయింట్లు, నిఫ్టీ 243 పాయింట్లు చొప్పున లాభపడ్డాయి.**

**ముంబయి:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ లాభాల్లో ముగిశాయి. నిన్న భారీ నష్టాలు చవిచూసిన మార్కెట్ సూచీలు.. నేడు అదే స్థాయిలో మళ్లీ పుంజుకున్నాయి. అమెరికా బాండ్ల రాబడులు కొంతమేర తగ్గుముఖం పట్టడం సూచీలకు కలిసొచ్చింది. ముఖ్యంగా ఐటీ, ఎఫ్ఎంసీజీ, ఫైనాన్షియల్, బ్యాంకింగ్ స్టాక్స్ రాణించాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ 100, స్మాల్ క్యాప్ 100 సూచీలు సైతం మోస్తరుగా లాభపడ్డాయి. ఈక్రమంలో సెన్సెక్స్ ఇంట్రాడేలో 900 పాయింట్లు లాభపడగా.. నిఫ్టీ మళ్లీ 24,800 ఎగువనకు ముగిసింది. సెన్సెక్స్ ఉదయం 80,897.00 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 80,951.99) స్వల్ప నష్టాల్లో ప్రారంభమైంది. కాసేపటికే లాభాల్లోకి వచ్చిన సూచీ.. రోజంతా అదే ఒరవడి కొనసాగింది. ఇంట్రాడేలో 81,905.17 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 769.09 పాయింట్ల లాభంతో 81,721.08 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 243.45 పాయింట్ల లాభంతో 24,853.15 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 72 పైసలు బలపడి 85.23గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో సన్‌ఫార్మా మినహా మిగిలిన స్టాక్స్ లాభాల్లో ముగిశాయి. ఎటర్నల్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఐటీసీ, నెస్లే ఇండియా, బజాజ్ ఫిన్‌సర్వ్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 64.38 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 3,327 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

## జొమాటోలో మరో బాదుడు..
## దూరాన్ని బట్టి ఇక డెలివరీ ఛార్జీ!




**ప్రముఖ ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్ జొమాటో కొత్తగా 'లాంగ్ డిస్టెన్స్ సర్వీస్ ఫీజు'ను ప్రారంభించింది.**

ప్రముఖ ఫుడ్ డెలివరీ ప్లాట్ ఫామ్ జొమాటో యూజర్లకు మరో షాకిచ్చింది. నష్టాల్ని తగ్గించుకొనే ప్రయత్నంలో భాగంగా కొత్త ఛార్జీల బాదుడు మొదలు పెట్టింది. దూరానికి అనుగుణంగా 'లాంగ్ డిస్టెన్స్ సర్వీస్ ఫీజు'ను ప్రారంభించింది. అంటే ఇకపై దూరంగా ఉన్న హోటల్/రెస్టరంట్ నుంచి ఫుడ్ ఆర్డర్ చేస్తే ఆ మేరకు ఛార్జీలు ఉంటాయన్నమాట.

4 కిలోమీటర్ల వెలుపల ఉన్న రెస్టరంట్ల నుంచి పెట్టే ఆర్డర్లకు జొమాటో 'లాంగ్ డిస్టెన్స్ సర్వీస్ ఫీజు' వర్తిస్తుంది. రెస్టరంట్, డెలివరీ అడ్రస్ మధ్య దూరం 4 నుంచి 6 కిలోమీటర్ల మధ్య ఉంటూ ఆర్డర్ విలువ రూ.150 దాటితే కస్టమర్లకు రూ.15 వసూలు చేయనున్నారు. అదే 6 కిలోమీటర్ల పరిధి దాటితే ఆర్డర్ విలువతో సంబంధం లేకుండా నగరాన్ని బట్టి సర్వీస్ ఛార్జి రూ.25 నుంచి రూ.35 వరకు ఉంటుంది. కొవిడ్ విజృంభనకు ముందు జొమాటో 4 నుంచి 5 కిలోమీటర్ల పరిధి వరకు ఉన్న దూరానికి ఎలాంటి ఛార్జీలు విధించేది కాదు. మహమ్మారి తర్వాత అనేక రెస్టరంట్లు తాత్కాలికంగా మూతపడిన సమయంలో ఆ డెలివరీ పరిధిని 15 కిలోమీటర్ల వరకు పెంచింది. తర్వాత క్రమంగా తగ్గించుకుంటూ వచ్చింది. డెలివరీ ఫీజును మొదలుపెట్టింది. ఇప్పుడు దూరాన్ని బట్టి ఫీజు వసూలుచేయాలని నిర్ణయించింది. అయితే, డిస్టెన్స్ ఛార్జీ, సర్వీసు ఛార్జీ ఆర్డర్ విలువకు 30 శాతం మించకుండా చూసుకోవాలని రెస్టరంట్ పార్టనర్‌లకు జొమాటో సూచించింది. మరోవైపు జొమాటో తన క్విక్ కామర్స్ విభాగమైన బ్లింకిట్ పై పెద్దఎత్తున ఖర్చు చేస్తోంది. దీంతో నష్టాలను మూటగట్టుకుంటోంది. ఈ క్రమంలోనే నష్టాలను తగ్గించుకొనే ప్రయత్నంలో భాగంగా పలు చర్యలు చేపడుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ప్లాట్ ఫామ్ ఫీజును వసూలుచేస్తున్న ఈ కంపెనీ తాజాగా.. జొమాటో గోల్డ్ చందాదారులకు రెయిన్ సర్‌ఛార్జీ మినహాయింపును తొలగించింది. ఈ వార్తల నేపథ్యంలో నేడు ట్రేడింగ్ సెషన్‌లో జొమాటో షేర్లు లాభాల్లో ట్రేడవుతున్నాయి. 12:40 గంటల సమయంలో ఎటర్నల్ (జొమాటో) షేర్లు ఎన్ఎస్ఈలో 4.20 శాతం లాభంతో రూ.237.55 వద్ద కొనసాగుతున్నాయి.

## ఎయిర్‌టెల్ యూజర్లకు
## గూగుల్ వన్ క్లౌడ్ స్టోరేజీ




**న్యూఢిల్లీ: కస్టమర్లకు క్లౌడ్ స్టోరేజీ ప్రయోజనాలను అందించే దిశగా టెక్ దిగ్గజం గూగుల్‌తో టెలికం సంస్థ భారతి ఎయిర్‌టెల్ ఒప్పందం కుదుర్చుకుంది.**

ఒప్పందం ప్రకారం ఎయిర్‌టెల్ పోస్ట్ పెయిడ్, వైఫై యూజర్లందరికీ ఆరు నెలల పాటు 100 జీబీ మేర గూగుల్ వన్ క్లౌడ్ స్టోరేజ్ సబ్‌స్క్రిప్షన్ సర్వీసు ఉచితంగా లభిస్తుంది. దీన్ని మరో అయిదుగురితో షేర్ చేసుకోవచ్చు. 6 నెలల ఉచిత వ్యవధి పూర్తయిన తర్వాత నుంచి నెలకు రూ. 125 చొప్పున చెల్లించాల్సి ఉంటుంది.

డివైజ్‌లలో డేటా స్టోరేజ్ పరిమితుల వల్ల మాటిమాటికీ ఫోటోలు, వీడియోలు, డాక్యుమెంట్లను డిలీట్ చేయాల్సిన పరిస్థితి ఉంటున్న నేపథ్యంలో క్లౌడ్ స్టోరేజీ ఉపయోగకరంగా ఉంటుందని ఎయిర్‌టెల్ తెలిపింది.




## కియా కరెన్స్ క్లావిస్ విడుదల..

# ధర రూ.11.50 లక్షల నుంచి ప్రారంభం

**కియా కరెన్స్ క్లావిస్ మోడల్ దేశీయ మార్కెట్‌లోకి అడుగుపెట్టింది. దీని ధరను రూ.11.50 లక్షలుగా నిర్ణయించారు.**

దక్షిణ కొరియాకు చెందిన ఆటోమొబైల్ దిగ్గజం కియా మోటార్స్.. కరెన్స్ క్లావిస్ ను శుక్రవారం విడుదల చేసింది. దీని ప్రారంభ ధరను రూ.11.50 లక్షలుగా (ఎక్స్‌షోరూమ్) నిర్ణయించింది. అధునాతన ఫీచర్లు, కొత్త హంగులు, మెరుగైన భద్రతా ఫీచర్లను జోడించింది. కంపెనీ అధికారిక వెబ్‌సైట్, డీలర్‌షిప్‌ల వద్ద మే 9 నుంచి బుకింగ్స్ ప్రారంభమయ్యాయి. కియా కరెన్స్ క్లావిస్ మూడు రకాల ఇంజిన్ ఆప్షన్లతో వస్తోంది. 1.5 లీటర్ పెట్రోల్ ఇంజిన్ 113 హెచ్‌పీ పవర్‌ను, 143.8 ఎన్ఎం టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. 1.5 లీటర్ టర్బో పెట్రోల్ ఇంజిన్ 157 హెచ్‌పీ పవర్‌ను, 253 ఎన్ఎం టార్క్‌ను విడుదల చేస్తుంది. 1.5 లీటర్ డీజిల్ ఇంజిన్ 113 హెచ్‌పీ పవర్‌ను 250 ఎన్ఎం టార్క్‌ను ఇస్తుంది.

ఎక్స్‌టీరియర్ పరంగా చూస్తే కియా కరెన్స్ క్లావిస్ పూర్తి కొత్త డిజైన్‌తో వస్తోంది. ముందువైపు పాడ్ ఎల్ఈడీ హెడ్‌లైట్స్, వీ షేప్ ఎల్ఈడీ డీఆర్ఎల్స్, బ్లాక్డ్ ఆఫ్ గ్రిల్‌తో డిజైన్ చేశారు. పనోరమిక్ సన్‌రూఫ్, స్పోర్టీ 17 అంగుళాల అల్లాయ్ వీల్స్‌తో మరింత ఆకట్టుకునే లుక్‌తో దీన్ని తీసుకొచ్చారు. క్రోమ్ డోర్ హ్యాండిల్స్, సిల్వర్ రూఫ్ రెయిల్స్‌తో వస్తోంది. వెనకభాగంలో కరెన్స్‌ను ఫాలో అయినప్పటికీ.. ఎల్ఈడీ లైట్ స్ట్రిప్‌కు ఫ్రెష్ లుక్ ఇచ్చారు.

**ఇక ఇంటీరియర్ విషయానికొస్తే..**

క్లావిస్‌లో సెల్టోస్ తరహాలో 22.62 అంగుళాల డ్యూయల్ స్క్రీన్ సెటప్ ఉంది. 10.25 అంగుళాల డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్ ప్యానెల్, 10.25 అంగుళాల టచ్ ఇన్ఫోటైన్‌మెంట్ డిస్‌ప్లే ఉన్నాయి. వెంటిలేటెడ్ ఫ్రంట్ సీట్స్, రీడిజైన్డ్ ఏసీ వెంట్స్, ఆటో కంట్రోల్స్, ఫోర్‌వే పవర్ అడ్జస్టబుల్ సీట్లు, వైర్‌లెస్ ఆండ్రాయిడ్ ఆటో, యాపిల్ కార్ ప్లే, 8 స్పీకర్ బోస్ సౌండ్ సిస్టమ్ ఇందులో ఉన్నాయి.

కరెన్స్ క్లావిస్‌లో 20కి పైగా భద్రతాపరమైన లెవెల్ 2 అడాస్ ఫీచర్లు ఉన్నాయి. 6 ఎయిర్‌బ్యాగ్‌లు, 360డిగ్రీ కెమెరా, ఎలక్ట్రానిక్ పార్కింగ్ బ్రేక్ విత్ ఆటో హోల్డ్, ఫ్రంట్, రేర్ పార్కింగ్ సెన్సర్లు, లేన్ కీప్ అసిస్ట్, స్మార్ట్ క్రూయిజ్ కంట్రోల్, బ్లైండ్ స్పాట్ కొలిజన్ వార్నింగ్ వంటి అధునాతన ఫీచర్లను క్లావిస్‌కు జోడించారు. మొత్తం 7 ట్రిమ్స్‌లో లభిస్తుంది. ప్రారంభ ధర రూ.11.50 లక్షల నుంచి గరిష్ఠంగా రూ.18 లక్షల వరకు ఉంది.

# గీతా సందేశంతో.. రెండో రోజూ కేన్స్‌లో ఐశ్వర్య మెరుపులు






కేన్స్ వేదికపై ఐశ్వర్యారాయ్ రెండోరోజు మెరిశారు. భగవద్గీత సందేశాన్ని ప్రపంచానికి వివరించారు.

22వ సారి కేన్స్ వేడుకలకు హాజరయ్యారు ఐశ్వర్యారాయ్. మొదటిరోజు హాఫ్ వైట్ శారీలో భారతీయత ఉట్టిపడేలా రాయల్ లుక్‌లో కనిపించిన ఆమె.. రెండో రోజూ తన ప్రత్యేకతను చాటుకున్నారు. మోడ్రన్ దుస్తులు ధరించినప్పటికీ భారతీయ సంస్కృతి సంప్రదాయలకు విలువనిచ్చారు. తన డ్రెస్‌పై భగవద్గీత శ్లోకంతో అందరి దృష్టిని ఆకర్షించారు. ఈ ఫొటోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి.

ప్రముఖ డిజైనర్ గౌరవ్ గుప్తా ఈ విషయాన్ని వెల్లడిస్తూ ఫొటోలు షేర్ చేశారు. "ఐశ్వర్య ధరించిన డ్రెస్‌కు ఒక ప్రత్యేకత ఉంది. ఆ బనారసీ కేప్‌పై 'భగవద్గీతలోని 'కర్మణ్యేవాధికారస్తే మా ఫలేషు కదాచన' అనే శ్లోకాన్ని చేతితో సంస్కృతంలో ఎంబ్రాయిడరీ చేశారు"

అని తెలిపారు. దీంతో ఈరోజు ఐశ్వర్య ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను, భగవంతుడు అందించిన అమూల్య సంపద భగవద్గీత గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిచెప్పారు. ఐశ్వర్య రెండోరోజు లుక్‌పై నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. అలాగే భగవద్గీతకు ఇటీవల యునెస్కో మెమొరీ ఆఫ్ వరల్డ్ రిజిస్టర్‌లో చోటు లభించిన విషయం తెలిసిందే. ఈ విషయాన్ని ఐశ్వర్య ప్రపంచానికి చాటిచెప్పడం కోసం ఈ డ్రెస్ ధరించి ఉంటారని అభిప్రాయపడుతున్నారు.

తొలిరోజు కూడా ఈ కేన్స్ క్వీన్ తన లుక్‌తో అందరి దృష్టిని ఆకర్షించారు. కొన్నేళ్లుగా కేన్స్‌లో మెరుస్తున్న ఈ భామ ఈసారి భారతీయత ఉట్టిపడేలా.. చీరకట్టుతో నుదుటిన సిందూరం పెట్టుకొని సినీప్రియుల దృష్టిని ఆకట్టుకున్నారు.



# థియేటర్ల బంద్ నిర్ణయం వెనుకున్నదెవరు?: విచారణకు మంత్రి దుర్గేశ్ ఆదేశం

**థియేటర్ల బంద్ నిర్ణయం వెనుకున్నదెవరో తెలుసుకోవాలని హోంశాఖ ముఖ్య కార్యదర్శిని.. ఏపీ మంత్రి కందుల దుర్గేశ్ ఆదేశించారు.**

జూన్ 1 నుంచి థియేటర్లు బంద్ చేయాలని ఎగ్జిబిటర్లు నిర్ణయం తీసుకున్న అంశంపై విచారణ చేపట్టాలని, ఈ వ్యవహారం వెనుక ఎవరు ఉన్నారో తెలుసుకోవాలని హోం శాఖ ముఖ్య కార్యదర్శిని ఏపీ సినిమాటోగ్రఫీ, పర్యాటక శాఖల మంత్రి కందుల దుర్గేశ్ ఆదేశించారు. ఈ వివరాలు తెలియజేస్తూ జనసేన పార్టీ 'ఎక్స్'లో పోస్టు పెట్టింది. ''హరిహర వీరమల్లు' విడుదలకు ముందు థియేటర్లు మూసి వేయాలని ఆ నలుగురు ఒత్తిడి చేస్తున్నారనే వార్తలు వచ్చాయి. ఈ క్రమంలో దుర్గేశ్ స్పందించి హోం శాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజిత్‌తో మాట్లాడారు. ఈ పరిణామంతో పాటు ఎగ్జిబిటర్లు, డిస్ట్రిబ్యూటర్లు ఒక గ్రూపులా ఏర్పడి ఇలాంటి నిర్ణయాలు తీసుకోవడంపై విచారణ చేయాలని సూచించారు. సినిమా హాళ్ల మూసివేత కారణంగా ఎన్ని సినిమాలు ప్రభావితం అవుతాయి? ఎంత ట్యాక్స్ రెవెన్యూకి విఘాతం కలుగుతుందనే కోణంలోనూ వివరాలు సేకరించబోతున్నారు'' అని జనసేన పోస్టులో పేర్కొంది.జూన్ 1 నుంచి థియేటర్లు బంద్ చేయాలని నిర్ణయించుకున్నట్టు కొన్ని రోజుల క్రితం తెలుగు రాష్ట్రాల ఎగ్జిబిటర్లు తేల్చి చెప్పిన సంగతి తెలిసిందే. అద్దె ప్రాతిపదికన సినిమాల్ని ప్రదర్శిస్తుండడంతో తమకు ఆదాయం సరిపోవడం లేదని, మల్టీప్లెక్స్ తరహాలోనే వసూళ్లలో పర్సెంటేజీ విధానాన్ని అమలు చేయాలంటూ సింగిల్ థియేటర్ల యాజమాన్యాలు పట్టుబట్టాయి. మల్టీప్లెక్స్‌ల్లో పర్సెంటేజీల ప్రకారం ప్రదర్శనలు జరుగుతుండగా, తాము మాత్రం అద్దె ప్రాతిపదికన ఎందుకు సినిమాల్ని ప్రదర్శించాలని పలువురు యజమానులు తమ వాదనను వినిపించారు. దీనిపై ఇప్పటికే ఎగ్జిబిటర్లు, డిస్ట్రిబ్యూటర్లతో సంయుక్తంగా సమావేశం నిర్వహించిన నిర్మాతలు.. శనివారం మరోసారి భేటీ కానున్నారు. ఈ భేటీ అనంతరం థియేటర్ల బంద్‌పై తుది నిర్ణయం ప్రకటించే అవకాశం ఉంది.



# నాన్న కాళ్లు పట్టుకోవాలని ఉంది.. కానీ: మంచు మనోజ్

**తమ కుటుంబంలో ఇటీవల చోటుచేసుకున్న పరిణామాల గురించి మంచు మనోజ్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు.**

**తన తండ్రి మోహన్‌బాబు కాళ్లు పట్టుకోవాలని ఉందని, తన కుమార్తెను ఆయన ఒడిలో పెట్టాలనుందని నటుడు మంచు మనోజ్ అన్నారు. తమ కుటుంబంలో ఇటీవల చోటుచేసుకున్న పరిణామాల గురించి ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు.**

''9 ఏళ్లుగా నా పని నేను చేసుకుంటున్నా. నా భార్య బొమ్మల కంపెనీ ప్రారంభించింది. దానికి నేను ఆర్ట్ వర్క్ చేశా. కథలు రాశా. ఆత్మగౌరవంతో బతికాం. నేను ఎలాంటి వాడినో చాలా మందికి తెలుసు. ఊహించని విధంగా ముప్పు ఎదురైంది. నిస్సహాయ స్థితిలో ఉన్న కారణంగా మీడియా ముందుకొచ్చా. నా సతీమణి ప్రెగ్నెన్సీ సమయంలో మేమంతా మళ్లీ కలిశాం. అది మా కుటుంబంలో ఒకరికి నచ్చలేదు. మరోవైపు, కాలేజీలోని కొన్ని సమస్యల గురించి పెద్దాయన వరకూ వెళ్లడం లేదంటూ విద్యార్థులు లెటర్స్ రాసి నాకు ఇచ్చారు. 'నీకేంటి సంబంధం?' అన్న మాట అప్పుడొచ్చింది''

''అక్కడ పనిచేసే వారందరితో నాపైనా, నా భార్యపైనా కేసులు పెట్టించారు. సంబంధం లేని విషయంలోకి నా భార్యను లాగారు. అప్పుడు నా హృదయం ముక్కలైంది. తనకు అన్నీ నేనే. నేను తప్పు చేయలేదు. ఒక్క కేసు కూడా పెట్టలేదు. గొడవ పెట్టుకోలేదు. నాకూ ఆవేశం ఉంది. బాధతో వచ్చిన కోపం అది. వెళ్లి నాన్న కాళ్లు పట్టుకోవాలని, నా పాపను ఆయన ఒడిలో పెట్టాలని ఇప్పటికీ ఉంది. కానీ, చేయని తప్పుని అంగీకరిస్తే..? నా పిల్లలకు నేనేం నేర్పిస్తా. మా నాన్న నేర్పించిన నీతి ఇది. అందుకే నేను ముందుకెళ్లలేపోతున్నా. మేమంతా మళ్లీ కలిసి ఉండాలని రోజూ దేవుడిని ప్రార్థిస్తున్నా. సమస్యలు సృష్టించిన వారు తమ తప్పుని తెలుసుకుంటారనే నమ్మకం ఉంది'' అని పేర్కొన్నారు. 'భైరవం' సినిమాతో ప్రేక్షకులను పలకరించనున్నారు మనోజ్. ఆయన, బెల్లంకొండ సాయి శ్రీనివాస్, నారా రోహిత్ కలిసి నటించిన చిత్రమిది. విజయ్ కనకమేడల దర్శకుడు. ఈ నెల 30న సినిమా విడుదల కానుంది.





# విక్రమ్ సరసన క్రేజీ హీరోయిన్‌కు ఛాన్స్.. హిట్ కాంబినేషన్

చిత్రపరిశ్రమలో వైవిధ్య భరిత కథాచిత్రాలకు కేరాఫ్ చియాన్ విక్రమ్. ఈయన తాను నటించే ప్రతి చిత్రంలోనూ కొత్తగా కనిపించడానికి ప్రయత్నిస్తుంటారు. అలా ఇటీవల తంగలాన్, వీర ధీర సూరన్ చిత్రాల్లో నటించి తన ప్రత్యేకతను చాటుకున్నారు. కాగా తాజాగా విక్రమ్ తన 63వ చిత్రంలో నటించడానికి సిద్ధమవుతున్నారు. ఈ చిత్రానికి మడోనా అశ్విన్ కథ, దర్శకత్వం బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఇంతకుముందు మండేలా, మావీరన్ వంటి సక్సెస్‌ఫుల్ చిత్రాలకు దర్శకత్వం వహించారన్నది గమనార్హం. కాగా ఈ క్రేజీ చిత్రాన్ని శాంతి పిక్చర్స్ సంస్థ నిర్మించనుంది.

ఈ సంస్థ ఇంతకుముందు శివకార్తికేయన్ కథానాయకుడిగా మావీరన్ వంటి విజయవంతమైన చిత్రాన్ని నిర్మించిందన్నది గమనార్హం. కాగా తాజాగా విక్రమ్ హీరోగా నిర్మించే చిత్రానికి సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుగుతున్నాయి. అయితే ఇందులో విక్రమ్ సరసన నటించే హీరోయిన్ ఎవరన్నది ఆసక్తిగా మారింది. ఇప్పటికే నటి ప్రియాంక మోహన్, అలాగే శ్రీనిధిశెట్టిలలో ఒకరు నటింపజేసే ప్రయత్నాలు జరిగినట్లు సమాచారం. కాగా తాజాగా లక్కీ కథానాయకి మీనాక్షి చౌదరిని నటింపజేయడానికి చర్చలు జరుగుతున్నట్లు సమాచారం.

ఈ కన్నడ బ్యూటీ ఇటీవల తెలుగు, తమిళ భాషల్లో మంచి రేసింగ్‌లో ఉన్నారు. ఈమె ఇంతకు ముందు తమిళ్, తెలుగు భాషల్లో దుల్కర్ సల్మాన్‌కు జంటగా నటించిన లక్కీ భాస్కర్ చిత్రం మంచి విజయాన్ని సాధించింది. అలాగే వెంకటేష్ సరసన నటించిన తెలుగు చిత్రం సంక్రాంతికి వస్తున్నాం కూడా సూపర్ హిట్ అయింది. దీంతో ప్రస్తుతం ఈమె క్రేజీ కథానాయకిగా వెలుగొందుతున్నారు. కాగా మరోసారి తమిళంలో విక్రమ్‌తో జత కట్టడానికి రెడీ అవుతారా? అన్నది వేచి చూడాలి.

# ఆ విషయంలో దురదృష్టవంతుడిని: కమల్ హాసన్



ఇండస్ట్రీలోని దిగ్గజ దర్శక నిర్మాతలతో తాను వర్క్ చేయలేకపోయానని కమల్ హాసన్ విచారం వ్యక్తంచేశారు. ఈ విషయంలో తాను దురదృష్టవంతుడినన్నారు.

'థగ్ లైఫ్' అంటూ ప్రేక్షకులను పలరించేందుకు సిద్ధమయ్యారు అగ్ర కథానాయకుడు కమల్ హాసన్. మణిరత్నం దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమా జూన్ 5న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈసందర్భంగా ప్రచారంలో పాల్గొన్న కమల్ కొన్ని ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. మలయాళ ఇండస్ట్రీపై తనకున్న అభిమానాన్ని వివరించారు. పరిశ్రమలోని దిగ్గజ దర్శక నిర్మాతలతో వర్క్ చేయలేకపోయినందుకు బాధపడ్డారు.

మలయాళ పరిశ్రమలో అవకాశాల గురించి మాట్లాడుతూ.. "నా కంపెనీని నడపడానికి నేను ఇప్పటికీ సంపాదన వెంట పరుగెడుతున్నాను. నిజానికి నా దగ్గర ఉన్న డబ్బు కంటే ఎక్కువ అవసరం లేదు. కానీ, నా సినిమాలు తీయడానికి మరింత డబ్బు అవసరం. అందుకే ఆర్థికంగా బలపడడం కోసం మాలీవుడ్ ఇండస్ట్రీని ఎంచుకున్నాను. నేను ఒక విషయంలో దురదృష్టవంతుడిని. ఈ రంగంలోకి ప్రవేశించినప్పటికీ ఎం.టీ వాసుదేవన్ నాయర్, మృణాల్ సేన్ వంటి దిగ్గజాలతో నేను సినిమాలు చేయలేకపోయాను" అని చెప్పారు.

సినిమా ఫలితాల గురించి మాట్లాడుతూ.. "నేను మూడేళ్ల వయసు ఉన్నప్పటి నుంచి నటించడం మొదలుపెట్టాను. ప్రతిరోజూ మంచి రోజుగానే భావిస్తాను. అందుకే సినిమా విడుదల రోజు ఆందోళన చెందను. ఈ పరిణితి అనుభవాన్ని బట్టి వస్తుంది. ప్రతి సినిమా విజయం సాధించాలని కోరుకుంటాం. భారీ బడ్జెట్‌తో దాన్ని నిర్మిస్తాం. ఒక్కోసారి అనుకున్న ఫలితం రాదు. అప్పుడు కొన్నిసార్లు ఆడియన్స్‌ను నిందిస్తాం. మరికొన్నిసార్లు మనల్ని మనమే నిందించుకుంటాం. దీన్ని అంగీకరించడానికి కొంత సమయం పడుతుంది. వయసు, అనుభవం మనకు ఎన్నో విషయాలు నేర్పుతాయి" అని వివరించారు.

'నాయకన్' లాంటి హిట్ తర్వాత కమల్ - మణిరత్నం కాంబినేషన్‌లో వస్తోన్న చిత్రమిది. గ్యాంగ్‌స్టర్, యాక్షన్ డ్రామా ఫిల్మ్‌గా ఇది సిద్ధమవుతోంది. త్రిష, శింబు కీలకపాత్రల్లో కనిపించనున్నారు. కమల్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సినిమా నాయకన్ కంటే బాగుంటుందని కమల్ హాసన్ పలు ఇంటర్వ్యూల్లో ధీమా వ్యక్తంచేశారు.



## టీమ్‌ఇండియా ఇంగ్లండ్ టూర్..

### జైస్వాల్‌తో కలిసి గిల్ ఓపెనింగ్ చేయడా..?

**ఇంగ్లండ్‌తో ఐదు టెస్టుల సిరీస్‌కు బీసీసీఐ శనివారం టీమ్‌ఇండియా జట్టును ప్రకటించనుంది.**

ఇంగ్లండ్‌తో ఐదు టెస్టుల సిరీస్ ఆడేందుకు టీమ్‌ఇండియా సిద్ధమవుతోంది. రోహిత్ శర్మ టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించిన నేపథ్యంలో.. సారథ్య బాధ్యతలు ఎవరికి అప్పగిస్తారన్న విషయం ఆసక్తికరంగా మారింది. మరోవైపు జట్టు కూర్పుపైనా వార్తలు వస్తున్నాయి. యశస్వి జైస్వాల్‌తో శుభ్‌మన్ గిల్ ఓపెనింగ్ చేసే అవకాశాలు లేవని ఓ క్రీడా ఛానల్ పేర్కొంది. హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ టాప్ ఆర్డర్ బ్యాటింగ్‌లో మార్పులు చేయాలనుకుంటున్నాడని.. జైస్వాల్‌తో కలిసి కేఎల్ రాహుల్ ఓపెనింగ్ చేసే అవకాశాలు ఉన్నాయని తన కథనంలో పేర్కొంది. అప్పుడు గిల్‌ను నంబర్ 4 స్థానంలో ఆడించనున్నట్లు తెలుస్తోంది.

ఇక శుభ్‌మన్ గిల్ టీమ్‌ఇండియాకు సారథ్య బాధ్యతలు వహించడం ఖాయంగా కనిపిస్తోంది. చివరి నిమిషంలో మార్పులు జరగకపోతే తప్ప.. గిల్‌కు కెప్టెన్సీ అప్పగించడం లాంఛనమేనని చెబుతున్నారు. దేశీయంగా అద్భుత ప్రదర్శన చేసిన సాయి సుదర్శన్, కరుణ్ నాయర్‌లకు టెస్టు జట్టులో చోటు దక్కే అవకాశం ఉంది. ఇంగ్లండ్‌తో ఐదు టెస్టుల సిరీస్‌కు బీసీసీఐ శనివారం టీమ్‌ఇండియా జట్టును ప్రకటించనుంది.





# బెంగళూరుకు షాక్..

## సన్‌రైజర్స్ హైదరాబాద్ ఘన విజయం

**కీలక సమయంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు ఓటమి ఎదురైంది. ఇప్పటికే ఎలిమినేట్ అయిన సన్‌రైజర్స్ హైదరాబాద్ ఘన విజయం సాధించడం విశేషం.**

ఐపీఎల్ 2025 సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ మరో విజయం సాధించింది. పాయింట్ల పట్టికలో అగ్రస్థానంపై కన్నేసిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు షాక్ ఇచ్చింది. లఖ్‌నవూ వేదికగా జరిగిన మ్యాచ్‌లో బెంగళూరుపై హైదరాబాద్ 42 పరుగుల తేడాతో గెలిచింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఎస్ఆర్‌హెచ్ 231/6 స్కోరు చేసింది. అనంతరం లక్ష్య ఛేదనలో ఆర్సీబీ 189 పరుగులకే ఆలౌటైంది. ఈ ఓటమితో ఆర్సీబీ పాయింట్ల పట్టికలో మూడో స్థానానికి పడిపోయింది. పంజాబ్ కింగ్స్ రెండో స్థానానికి చేరుకుంది. పాయింట్ల పరంగా (17) ఇరు జట్లకు ఒకటే కాగా.. నెట్ రన్‌రేట్‌లో మాత్రం పంజాబ్ (+0.389) కంటే ఆర్సీబీ (+0.255) వెనుకబడింది. పంజాబ్ ఇంకా రెండు మ్యాచులు ఆడాల్సి ఉండగా.. బెంగళూరుకు ఒకటే మిగిలి ఉంది.

**ఆర్సీబీ ఓపెనింగ్ మినహా...**

సన్‌రైజర్స్ హైదరాబాద్ నిర్దేశించిన 232 పరుగుల భారీ లక్ష్య ఛేదనను బెంగళూరు అద్భుతంగా ప్రారంభించింది. ఓపెనర్లు ఫిల్ సాల్ట్ (62), విరాట్ కోహ్లీ (43) దూకుడుగా ఆడారు. తొలి వికెట్‌కు ఏడు ఓవర్లలోపే 80 పరుగులు జోడించారు. కోహ్లీ ఔటైనప్పటికీ సాల్ట్ మాత్రం వేగంగా ఆడటంతో బెంగళూరు విజయం దిశగానే సాగింది. మయాంక్ అగర్వాల్ (11), రజత్ పటీదార్ (18) దూకుడు ప్రదర్శించలేకపోయారు. స్వల్ప వ్యవధిలో సాల్ట్, మయాంక్ వికెట్లను హైదరాబాద్ బౌలర్లు పడగొట్టారు. అయితే, రజత్‌తో కలిసి జితేశ్ శర్మ ఇన్నింగ్స్‌ను నిలబెట్టేందుకు ప్రయత్నించాడు. వీరిద్దరూ నాలుగో వికెట్‌కు 25 బంతుల్లోనే 44 పరుగులు రాబట్టారు. ఎప్పుడైతే రజత్ రనౌట్ రూపంలో ఔటయ్యాడో.. బెంగళూరు బ్యాటర్లు వరుసగా పెవిలియన్‌కు క్యూ కట్టారు.

**డెత్‌లో హైదరాబాద్ బౌలర్లు భళా..**

అప్పటి వరకు భారీగా పరుగులు ఇచ్చిన సన్‌రైజర్స్ బౌలర్లు కట్టుదిట్టంగా బంతులేశారు. డెత్ ఓవర్లలో (16 నుంచి 20) కేవలం 22 పరుగులే మాత్రమే ఇచ్చి ఏడు వికెట్లు పడగొట్టారు. భారీ హిట్టర్లు రొమారియో షెఫర్డ్ (0), టిమ్ డేవిడ్ (1) విఫలం కావడం బెంగళూరును దెబ్బతీసింది. కృనాల్ పాండ్య (8), భువనేశ్వర్ (3), యశ్ దయాల్ (3) త్వరగానే పెవిలియన్‌కు చేరారు. హైదరాబాద్ బౌలర్లలో కెప్టెన్ పాట్ కమిన్స్ 3, ఇషాన్ మలింగ 2.. జయ్‌దేవ్, హర్షల్ పటేల్, హర్ష్ దూబె, నితీశ్ తలో వికెట్ తీశారు.

**ఇషాన్ సూపర్ ఇన్నింగ్స్**

టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్‌కు శుభారంభమే వచ్చింది. ఓపెనర్లు అభిషేక్ శర్మ (34), ట్రావిస్ హెడ్ (17) తొలి వికెట్‌కు 4 ఓవర్లలోనే 54 పరుగులు జోడించారు. కానీ, ఓపెనర్లిద్దరూ వెనువెంటనే ఔటైనా సరే హైదరాబాద్ స్కోరు బోర్డు వేగం మాత్రం ఆగలేదు. దానికి కారణం ఇషాన్ కిషన్ (94*: 48 బంతుల్లో 7 ఫోర్లు, 5 సిక్స్‌లు). ఐదో ఓవర్‌లో క్రీజ్‌లోకి అడుగు పెట్టిన అతడు చివరి వరకూ ఉండి అజేయంగా నిలిచాడు. తొలి మ్యాచ్‌లో సెంచరీ చేసిన తర్వాత అతడి నుంచి మరో సూపర్ ఇన్నింగ్స్ రావడం ఇదే కావడం గమనార్హం. హెన్రిచ్ క్లాసెన్ (24), అనికేత్ వర్మ (26)తో కలిసి విలువైన భాగస్వామ్యాలు నిర్మించాడు. నితీశ్ కుమార్ రెడ్డి (4), అభినవ్ మనోహర్ (12) రాణించలేదు. పాట్ కమిన్స్ (13*)తో కలిసి నితీశ్ ఏడో వికెట్‌కు మూడు ఓవర్లలోనే 43 పరుగులు రాబట్టాడు. బెంగళూరు బౌలర్లు రొమారియో షెఫర్డ్ 2... భువనేశ్వర్, లుంగి ఎంగిడి, సుయాశ్ శర్మ, కృనాల్ పాండ్య తలో వికెట్ తీశారు.



## వివాదంలో పంజాబ్ జట్టు..

**కోర్టుకెక్కిన ప్రీతి జింటా! పంజాబ్ కింగ్స్ జట్టు సహ యజమానులపై ప్రీతి జింటా కోర్టు కెక్కింది.**

పంజాబ్ కింగ్స్ జట్టులో వివాదం చెలరేగింది. ఆ జట్టు సహ యజమాని, బాలీవుడ్ నటి ప్రీతి జింటా కోర్టుకెక్కింది. జట్టు సహ డైరెక్టర్లు అయిన మోహిత్ బుర్మాన్, నెస్ వాడియాపై చండీగఢ్ కోర్టులో కేసు వేసింది. నిబంధనలకు విరుద్ధంగా వీరు సమావేశం నిర్వహించారంటూ పిటిషన్ వేసింది.

వీరు ముగ్గురు కేపీహెచ్ డ్రీమ్ క్రికెట్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్లుగా ఉన్నారు. ఐపీఎల్‌లోని పంజాబ్ కింగ్స్ జట్టు ఈ కంపెనీదే. గత నెల 21న నిర్వహించిన సర్వసభ్య సమావేశం చట్టబద్ధతను ప్రీతి జింటా కోర్టులో సవాలు చేసింది. కంపెనీ చట్టం 2013 ప్రకారం ఎలాంటి నిబంధనలు పాటించకుండానే ఈ సమావేశాన్ని నిర్వహించారని తన పిటిషన్‌లో పేర్కొంది. ఈ భేటీకి సంబంధించి అభ్యంతరాలను తాను ఏప్రిల్ 10నే ఈమెయిల్ రూపంలో తెలియజేసినప్పటికీ పట్టించుకోలేదని ఆమె పేర్కొంది. నెస్ వాడియా మద్దతుతో మోహిత్ బర్మాన్ ఈ సమావేశాన్ని నిర్వహించారని ఆరోపించింది.

తాను, మరో డైరెక్టర్ కరణ్ పాల్ ఈ సమావేశానికి హాజరైనప్పటికీ.. ఈ సమావేశం చట్టబద్ధత చెల్లదని ప్రకటించాలని ప్రీతి జింటా కోర్టును కోరింది. ఈ సమావేశంలో మునీశ్ ఖన్నాను డైరెక్టర్‌గా నియమించడాన్ని ప్రీతి జింటా, పాల్ వ్యతిరేకించారు. డైరెక్టర్‌గా ఖన్నా నియామకాన్ని నిలిపివేయాలని ఆమె తన పిటిషన్‌లో కోర్టును కోరింది. ఈ భేటీలో తీసుకున్న నిర్ణయాలను కంపెనీ అమలుచేయకుండా చూడాలని అభ్యర్థించింది. ఈ కేసు పరిష్కారం అయ్యేవరకూ.. తాను, కరణ్‌పాల్ లేకుండా బోర్డు సమావేశాలు నిర్వహించకుండా చూడాలని ప్రీతి జింటా కోర్టును కోరారు.

బోర్డులో వివాదాలు ఉన్నప్పటికీ.. ప్రీతి జింటా పంజాబ్ కింగ్స్ మ్యాచ్‌లకు హాజరై స్టేడియంలో జట్టుకు మద్దతుగా నిలిచింది. ఆటగాళ్లను ప్రోత్సహించింది. ఇక శ్రేయస్ అయ్యర్ నేతృత్వంలో పంజాబ్ కింగ్స్ ఈ సీజన్‌లో అద్భుతంగా రాణిస్తున్న విషయం తెలిసిందే. 11 ఏళ్ల అనంతరం ఆ జట్టు ప్లేఆఫ్స్‌కు చేరింది. టాప్ 2లో స్థానం లక్ష్యంగా ముందుకుసాగుతోంది.

## రోహిత్, కోహ్లీ టెస్టు రిటైర్మెంట్‌పై తొలిసారి స్పందించిన గంభీర్.. ఏమన్నాడంటే..?



**సుదీర్ఘ ఫార్మాట్ నుంచి రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ రిటైర్మెంట్ ప్రకటించిన విషయం తెలిసిందే. దీనిపై గంభీర్ స్పందించాడు.**

టీమ్‌ఇండియా స్టార్ ఆటగాళ్లు రోహిత్ శర్మ , విరాట్ కోహ్లీ టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించి అభిమానులను విస్మయానికి గురిచేసిన విషయం తెలిసిందే. వీరిద్దరూ లేకుండానే టీమ్‌ఇండియా ఇంగ్లండ్‌తో ఐదు టెస్టుల సిరీస్ కు సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో సీనియర్ ఆటగాళ్లైన వీరిద్దరి రిటైర్మెంట్లపై తొలిసారిగా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ స్పందించాడు.

టెస్టుల్లో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ స్థానాలను భర్తీ చేయడం చాలా కష్టమైన పని అని గంభీర్ పేర్కొన్నాడు. అయితే.. కొత్తతరం వస్తుందనే నమ్మకం తనకుందని ధీమా వ్యక్తం చేశాడు. ''అవును.. మనకు ఇద్దరు సీనియర్లు లేకుండానే ఆడే పరిస్థితి వచ్చింది. అయితే.. తాము సిద్ధంగా ఉన్నామని ఇతరులు చెప్పేందుకు ఇది అవకాశమని నేను నమ్ముతాను. వారిద్దరూ లేకుండా ఆడటం మాత్రం కష్టమైన పనే'' అని గంభీర్ ఓ క్రీడా ఛానల్‌తో మాట్లాడుతూ పేర్కొన్నాడు. గతంలో స్టార్ పేసర్ జస్ప్రిత్ బుమ్రా లేకుండానే టీమ్‌ఇండియా ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ గెలిచిందని ఇందుకు ఉదాహరణగా గంభీర్ చెప్పాడు. ''ఛాంపియన్స్ ట్రోఫీ సమయంలో బుమ్రా అందుబాటులో లేడు. అప్పుడు కూడా నేను ఇదే చెప్పాను. ఎవరైనా ఒకరు మిస్ అయితే.. మరొకరికి జాతీయ జట్టుకు ప్రత్యేకంగా ఏదైనా చేసే అవకాశం వస్తుంది. ఆ అవకాశం కోసం వేచి ఉండే ఇతర ఆటగాళ్లు ఉంటారని నేను నమ్ముతాను'' అని గంభీర్ స్పష్టం చేశాడు.

ఇక విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించడం వారి వ్యక్తిగత నిర్ణయమని.. ఆటగాళ్లపై ఒత్తిడి తీసుకువచ్చే హక్కు జట్టు యాజమాన్యానికి గానీ, సెలెక్షన్ కమిటీకి గానీ లేదని గంభీర్ స్పష్టం చేశాడు. ఇక ఇంగ్లండ్‌తో ఐదు టెస్టుల సిరీస్ ఆడేందుకు టీమ్‌ఇండియా సిద్ధమవుతోంది. రోహిత్ లేని నేపథ్యంలో టెస్టు సారథ్య బాధ్యతలను ఎవరికి అప్పగిస్తారో అన్నది ఆసక్తికరంగా మారింది. టీమ్‌ఇండియా జట్టును శనివారం ప్రకటించే అవకాశం ఉంది.



## ఇంగ్లండ్ టూర్‌కు ఆ స్టార్ పేసర్ దూరం..?

**ఇంగ్లండ్‌తో జరిగే ఐదు టెస్టుల సిరీస్‌కు టీమ్‌ఇండియా జట్టును శనివారం ప్రకటించనున్నారు. ఈ నేపథ్యంలో స్టార్ పేసర్ ఒకరు జట్టుకు దూరమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.**

ఇంగ్లండ్‌తో జరిగే ఐదు టెస్టుల సిరీస్‌కు టీమ్‌ఇండియా జట్టును శనివారం ప్రకటించనున్నారు. రోహిత్ శర్మ టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించిన నేపథ్యంలో.. ఎవరికి సారథ్య బాధ్యతలు అప్పగిస్తారన్న విషయం ఆసక్తికరంగా మారింది. మరోవైపు ఈ సిరీస్‌కు స్టార్ పేసర్ మహమ్మద్ షమీ దూరమయ్యే అవకాశాలు ఉన్నట్లు వార్తలు వస్తుండటం టీమ్‌ఇండియా అభిమానులను కలవరానికి గురిచేస్తోంది. షమీ టెస్టుల్లో సుదీర్ఘ స్పెల్స్ వేయలేడని బీసీసీఐ వైద్య బృందం యాజమాన్యానికి చెప్పినట్లు మీడియాలో వార్తలు వస్తున్నాయి. అతడిని జట్టులోకి తీసుకుంటే.. ఐదు టెస్టులూ ఆడే అవకాశాలు చాలా తక్కువని ఆ కథనాల్లో పేర్కొన్నారు. ఇంగ్లండ్ సిరీస్‌కు మరో 20 రోజులే సమయం ఉన్న నేపథ్యంలో ఈ వార్త టీమ్‌ఇండియాను ఇబ్బందికి గురిచేసేదే. మరోవైపు టెస్టు కెప్టెన్సీ రేసులో ఉన్న బుమ్రా కూడా.. వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్ వల్ల అన్ని టెస్టులు ఆడే అవకాశాలు కనిపించడం లేదు. దీంతో టీమ్‌ఇండియా జట్టును ఎంపిక చేయనున్న సెలక్షన్ కమిటీ ఈ విషయంలో సందిగ్ధంలో పడినట్లు సమాచారం. భారత జట్టు ప్రణాళికలపై కూడా ఇది ప్రభావం చూపించే అవకాశం ఉంది.

''షమీ ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ తరపున నాలుగు ఓవర్లు వేశాడు. అయితే.. అతడు ఒక రోజులో పది ఓవర్ల కంటే ఎక్కువ ఓవర్లు వేస్తాడా.. అన్న విషయం బోర్డుకు, సెలెక్టర్లకు తెలియదు. ఇంగ్లండ్‌లో టెస్టుల్లో పేసర్లు ఎక్కువ స్పెల్స్ వేసే అవసరం ఉండొచ్చు. మేం ఎలాంటి ఛాన్స్‌లు తీసుకోలేం'' అని ఓ బీసీసీఐ అధికారి ఆంగ్ల మీడియాకు తెలిపినట్లు సమాచారం. ఒకవేళ షమీని పక్కనపెడితే అతడి స్థానంలో అర్ష్‌దీప్ సింగ్‌కు లేదా హరియాణా పేసర్ అన్షుల్ కాంబోజ్‌కు అవకాశం లభించవచ్చు. ఇక షమీలో ఓవల్‌లో ఆస్ట్రేలియాపై చివరిసారిగా టెస్టు ఆడాడు. ఇక టెస్టు కెప్టెన్సీ రేసులో శుభ్‌మన్ గిల్, జస్ప్రీత్ బుమ్రా పోటీలో ఉన్నారు. సాయి సుదర్శన్, అర్ష్‌దీప్ సింగ్‌లకు తొలిసారి టెస్టు జట్టులో చోటు దక్కడం ఖాయం. కోహ్లీ, రోహిత్‌ల రిటైర్మెంట్ తర్వాత తొలిసారి భారత జట్టు ఎంపిక జరగనుంది.